RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




09 నవంబర్ 2024 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:136

## తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి తరహాలో ట్రస్టు బోర్డు




యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి తరహాలో ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై ముఖ్యమంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు.

చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ దేవస్థానాన్ని యాదాద్రికి బదులుగా భక్తులు పిలుచుకునే విధంగానే అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగానే వ్యవహారికంలోకి తీసుకురావాలి.

గోశాల నిర్వహణకు ఒక ప్రత్యేక విధానం తీసుకురావాలి. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలి.

గతంలో ఉన్నట్టుగానే భక్తులు కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి.

విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలి. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి కావాలి.

ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయడానికి వీలుగా నిధుల మంజూరు.

వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలు తయారు చేయాలి. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలి.

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొన్నం ప్రభాకర్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కు ప్రముఖుల శుభాకాంక్షలు



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. పిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,డి సి సి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి తధీతరులు శుక్రవారం ముఖ్యమంత్రిని కలిసి అభినందించారు.

## రేవంత్ రెడ్డి తో కలిసి పాదయాత్ర



## పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి :-** మూసీ పరివాహక ప్రాంతాల రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూడాలని మూసీ నది వద్దున పాదయాత్ర చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివయ్య ఆశీస్సులతో యాత్రను మొదలు పెట్టడం జరిగింది..

యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం కత్వ వరకు సుమారు 2.5 కి.మీ. మేర పాదయాత్ర సాగింది..

ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు..





**యదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం యాదగిరిగుట్ట చేరుకున్న ముఖ్యమంత్రి గారికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సీఎం కి వేద ఆశీర్వచనం అందించారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు









**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంజేమార్కెట్ క్రాస్ రోడ్ ప్రాంతంలో ఘనంగా కేక్ కోసి రేవంత్ రెడ్డి జన్మదిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా టీపీసీసీ కార్యదర్శి బండ ఆశోక్ మాజీ కార్పోరేటర్లు మమతా గుప్త, పరమేశ్వరి సింగ్ విచ్చేసినారు.ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి బండ ఆశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గడిల పాలననుంచి తెలంగాణాను విముక్తి కలిగించి హైదరాబాద్‌కు ముఖ్యమైనమూసీ నదిని పునర్జీవనం కలిగించాడానికి కృషి చేస్తున్నారు.

హైదరాబాద్ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటారని అన్నారు.మాజీ కార్పోరేటర్లు మమతా గుప్త, పరమేశ్వరి సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి ఎన్నో జన్మదినాలు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దంగా సతీష్ గౌడ్, నిర్మల్ కుమార్ యాదవ్,వి. జీ.పురుషోత్తం ,వంజరి శ్రీనివాస్ ,రాజకుమార్, ధనరాజ్, సంతోష్ గుప్త చిట్టీ, రాధా కృష్ణ,కామలుద్దీన్, యోగి,చిన్న నగేష్, రాబర్ట్.తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న ముఖ్యఅతిధులకు కాంగ్రెస్ నాయకులకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాబలం

09 నవంబర్ 2024 శనివారం


## ప్రైవేటీకరణ ప్రమాదమే!

పౌర విమానయాన రంగం జాతీయ ప్రయోజనాల దృష్టి కోణంలో చాలా కీలకమైనది. ఇది అన్ని రాష్ట్రాలను, దూరప్రాంతాలు, పర్వత ప్రాంతాలను సైతం అనుసంధానం చేస్తుంది. అంతేకాకుండా, ప్రపంచ దేశాలతో రవాణా సంబంధాలను ఏర్పరుస్తుంది. ప్రకృతి విపత్తులు సంభవిస్తే, అక్కడి ప్రజలను వేగంగా రక్షణా స్థలాలకు తరలించడంలో ఈ రంగం ఎంతో తోడ్పడుతుంది. అందుకే, పౌర విమానయాన రంగం ప్రజా రంగంలో, ప్రభుత్వ ఆధ్వర్యంలో తప్పక ఉండాలి. అందుకే స్వతంత్ర భారతదేశంలో “ఎయిర్ కార్పొరేషన్ చట్టం-1953” అమలులోకి వచ్చింది. దీనివల్ల ఆ సమయంలో ఉన్న ఎనిమిది ప్రైవేటు విమానయాన కంపెనీలు విలీనం చేయబడి ప్రభుత్వ రంగ సంస్థలుగా “ఇండియన్ ఎయిర్ లైన్స్”, “ఎయిర్ ఇండియా” రూపంలో ఏర్పడ్డాయి. 1990లలో గ్లోబలైజేషన్ వ్యాప్తి చెందడంతో పౌర విమానయాన రంగంలో ప్రైవేటీకరణకు అనుకూల వాతావరణం ఏర్పడింది. దీని ప్రవేశంతో ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రంగానికి వ్యతిరేక పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అన్ని రంగాలతో పాటు పౌర విమానయాన రంగంలో కూడా ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇక దేశంలో “నీతి ఆయోగ్” ఏర్పడి ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ‘నియో లిబరల్’ విధానాలను అమలు చేయమని కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. ఈ చర్యలతో ప్రభుత్వ రంగంలో 100 శాతం ప్రైవేటీకరణ దిశగా ముందుకు సాగింది. అయితే, లిబరలైజేషన్, ప్రైవేటీకరణ ప్రక్రియలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడానికి అలాగే క్రమంగా ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది.

1990లో పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్య నమూనా ద్వారా విమానాశ్రయాల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ప్రస్తుతం విమానాశ్రయాల నిర్మాణంలో 100 శా తం విదేశీ పెట్టుబడికి గేట్లు బార్లా తెరచి ఆ హ్వానం పలుకుతున్నా రు. అయితే, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ అనంతరం కూడా విమానయాన రంగం లో అనేక ప్రైవేటు సం స్థలు నిర్వాహణా సా మర్థ్యం లేక నష్టాల బారిన పడ్డాయి. వాయిదా నిధులు కూడా సకాలంలో చెల్లించని దశకు చేరుకున్నాయి. 2011కి 68.5 శాతం వృద్ధి అయినప్పటికీ, 2022కి తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాయి. దీంతో ఉద్యోగాలలో కోత విధించారు. విమానాశ్రయాలపై ఆధారపడి జీవించే వారికి కూడా ఉపాధి అవకాశాలు తగ్గాయి. పైగా ప్రయివేట్ రంగాలకు ఎంతసేపూ లాభాలపైనే దృష్టి ఉంటుంది. సేవా దృష్టి తక్కువై పొదుపుపై దృష్టి పెడతాయి. ప్రస్తుతం విమానయాన సంస్థలు ప్రయాణికుల సౌకర్యం కంటే లాభాలపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. దాంతో ప్రాంతీయ అసమానతలు మరింత ముదిరాయి. ఇతర ప్రాంతాలతో అనుసంధానం సైతం తగ్గింది. ఇక ప్రైవేటీకరణకు కారణంగా ఉద్యోగాల సంఖ్యలో కోత విధించారు. ఉద్యోగ భద్రత తగ్గింది. వేతనాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు తగ్గాయి. పైలెట్లకు ఇతర సిబ్బందికి పని గంటలు పెరిగాయి. సంస్థ నిర్వహణ వ్యయాలు తగ్గించడం కోసం విమాన సిబ్బందికి తగిన శిక్షణ లేకపోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ప్రైవేటీకరణతో పర్యావరణ సమస్యలను గౌరవించకపోవడం వల్ల కార్బన్ ఉద్గారాలు పెరిగాయి. స్థిరమైన విధానాల లేమితో సమర్థవంతమైన ఇంధన నిర్వహణ తగ్గింది. కార్పొరేటీకరణతో అసమాన అభివృద్ధి జరుగుతుంది. ప్రైవేటీకరణ వల్ల కొన్ని ఎయిర్‌లైన్స్ కు లాభాలు వస్తున్నాయి. ఇతర సంస్థలు కష్టాలను, నష్టా లను ఎదుర్కొంటున్నాయి. ఈ రంగంలో విదేశీ యాజమా న్యం, నియంత్రణ మూలంగా డేటా భద్రతా లోపాలు వస్తు న్నాయి. ఇవి అంతర్జాతీయ ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉంది. ప్రైవేటీకరణ కారణంగా ప్రభుత్వ పర్యవేక్షణ తగ్గడంతో బాధ్యతారహిత వైఖరి, అవినీతి పెరిగింది. నిరంకుశ మోనోపోలీల ఏర్పాటుతో మరికొన్ని సమస్యలు ఉన్నాయి. భారత పౌర విమానయాన రంగంలో ప్రైవేటీకరణ వల్ల తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు తలెత్తాయి. ఆర్థిక వృద్ధికి సామాజిక బాధ్యతకు మధ్య సంతులనం కాపాడడం ముఖ్యం. ప్రత్యామ్నాయాలు, పరిష్కారాలను అమలు చేయ డం ద్వారా భారతదేశం తన పౌర విమానయాన రంగాన్ని పునరుద్ధరించవచ్చు. జాతీయ ప్రయోజనాలు, కార్మికుల సంక్షేమం పర్యావరణ స్థిరత్వాన్ని ప్రాధాన్యం ఇవ్వడం కోసం ప్రయత్నించవచ్చు. దేశానికి పౌర విమానయాన రంగం కీలకమైనది. దేశ అభివృద్ధికి అవసరం. ప్రైవేటీకరణ ధోరణి ఈ రంగాన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలకు మార్గం సుగమం చేస్తుంది. దీన్ని అడ్డుకోవడం అత్యవసరం.

# కాంగ్రెస్ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన**

**తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి**

**విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి పొంగులేటి**








పాలేరు ప్రతినిధి నవంబర్ 8 (ప్రజాబలం)

నేలకొండపల్లి మండలంకాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ అన్ని రకాల మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు గురుకుల పాఠశాల,కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు విద్యార్థినులతో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంది, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి పాఠశాల,కళాశాల కలియతిరిగి ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యత తో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలయిన దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ విద్యకు కొత్త వెలుగులు

తెలంగాణా ప్రభుత్వం 11,062 టీచర్ పోస్టు లకు పరీక్షలు నిర్వహించి చరిత్రలో ఎప్పుడూ లేని వి ధంగా కేవలం 70 రోజు ల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసి అటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో విద్య అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చింది. 15 వేల మంది టీచర్లకు ప్రమోషన్స్ ఇచ్చింది. 20 వేల మంది టీచర్లను బదిలీ చేసింది. విద్యా కమిషన్ ఏర్పాటు చేసింది. ఇంటిగ్రేటెడ్ గురుకుల వ్యవస్థకి నాంది పలికింది. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుంది. డైట్ మెస్ చార్జీలు పెం చింది. మండల విద్యా అధికారులను నియమించింది. ఇలా సీఎం, మంత్రులు విద్యా వ్యవస్థపై పూర్తి స్థాయిలో దృష్టి ఉంచడం మంచి పరిణామం. ఇటీవల టీచర్ల ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15 వేల ఖాళీలు ఉన్నాయి. జాబ్ క్యాలెండర్ ప్రకారం, ఫిబ్రవరి లేదా మార్చి నెలలో మరొక డీఎస్సీ జారీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకై మరోసారి టెట్ నోటిఫికేషన్ సైతం జారీ చేశారు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత 10 సంవత్సరాల్లో ఒకే ఒక్క డీఎస్సి 2017 (టీఆర్టి) ద్వారా 8792 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అదీ కూడా తప్పనిసరి పరిస్థితుల్లో జారీ చేసింది. ఆ తర్వాత అభ్యర్థులు 2021 నుంచి అనేక ఆందోళనలు చేస్తే అసెంబ్లీ ఎన్నికల ముందు 5089 అరకొర పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల్లో ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే అభ్యర్థులు ఒత్తిడి చేయగానే లోక్‌సభ ఎన్నికల ముందు పాత నోటిఫికేషన్ రద్దు చేసి 11,062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు నిర్వహించి ఫలితాల వెల్లడి నియామక ప్రక్రియ రికార్డ్ సమయంలో పూర్తి చేసింది. ప్రస్తుతం ఉన్న టీచర్లలో ఎక్కువమంది 40 సంవత్సరాల లోపే ఉన్నారు.. వారు ఉద్యోగం బాధ్యతగా వ్యవహరించి తమ సొంత పిల్లలకు ఏ రకమైన విద్య అందించాలి. వారు ఉపాధ్యాయ సంఘాలు టీచర్ల సమస్యలపైనే డిమాండ్స్ కాకుండా విద్యార్థులు భవిష్యత్‌కి కొత్త బాటలు వేయాలి. అందులో భాగంగా తమ డిమాండ్స్ ఉండాలి..

## సీఎం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 08 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సీఎం నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.

# నవంబర్ 14 నుంచి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రివర్యులు భట్టి విక్రమార్క**

**ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టల పంపిణీ**

**రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం**

**మున్సిపాలిటితో పాటు మండలాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు**

**మధిర మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**









మధిర ప్రతినిధి నవంబర్ 08 (ప్రజాబలం)

మధిర నియోజక వర్గం భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 14న నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిరలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మధిర మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్షించారు మధిర మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులు రూపొందించిన ప్రణాళికలు, తదితర అంశాలను మున్సిపల్ కమీషనర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ నిర్వహణ గణనీయంగా పెరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టాలని, దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించేలా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేందుకు రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అవసరమైన స్వీపింగ్ మిషన్ లు కొనుగోలు చేయాలని, పట్టణంతో పాటు మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు ట్రీ కట్టర్, గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని ఉపముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పచ్చదనం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పట్టణంలోని ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం లేకుండా సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. మధిర మున్సిపల్ పరిధిలో పారిశుధ్య వాహనాల కదలికలు తెలుసుకు నేందుకు వీలుగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్ కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు పట్టణానికి వచ్చే ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. పాత డంపింగ్ యార్డ్ కు వెళ్లే ఇంటర్నల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మధిర మున్సిపాలిటీకి అధునాతన కార్యాలయ భవన నిర్మాణం ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు మధిర మున్సిపల్ రోడ్డు హద్దులు దాటి నిర్మాణాలు జరిగితే మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని, మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో వీధి దీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలని, వరద ముంపు ప్రాంతాల్లో రోడ్ల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మధిర పట్టణంలో చెత్త అధికంగా ఉండే వల్నరబుల్ ప్రదేశాలను గుర్తించి వాటిని శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు అనంతరం ఉప ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ ఇరిగేషన్ డీఈ నాగబ్రహ్మయ్య, సంబంధితఅధికారులతో సమీక్షించి మహాదేవపూర్ ఎత్తిపోతల పథకం పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని, జాలిమడి ఎడమ, కుడి కాలువ పరిశీలన చేసి మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు మధిర ఎర్రుపాలెం ముదిగొండ తహశీల్దార్లు రాంబాబు ఉషా శారద, సునీత ఎలిజబెత్, ఆర్ అండ్ బి అధికారులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది.సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు.. అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు.. వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం.

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్ల ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు.రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

# ప్రమాణాల పాటింపుపై దృష్టి అనివార్యమే

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించ బడుతుంది. నవంబర్ 9, 1989 న ప్రపంచంలో మొదటి సారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగ దారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపు కుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగ దారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగ దారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసన బద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్ .ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్ర గల వస్తువులు నాణ్యత కలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజనీరింగ్‌కు సబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణం ఏమిటో తెలుసా, మన జాతీయ పతాకం ఎంత పొడవు, వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతే కాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో 1955లో ప్రవేశ పెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలి కమ్యూని కేషన్స్ టీకాలు, నూనెగింజలు, త్రాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కు సంస్థ అనుమతి లేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి.ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి.

# కృత్రిమ జన్యువు సృష్టి కర్త ఖొరానా

పంజాబ్ (ఇప్పుడు పాకిస్తాన్) లో ఓ గ్రామంలోని ఏకైక అక్షరాస్యత కుటుంబంలో జన్మించి, చదవడం, వ్రాయడం తన తండ్రి ద్వారా నేర్చుకుని, నోబెల్ బహుమతి గ్రహీతగా... కృత్రిమ జన్యువును నిర్మించిన మొదటి వ్యక్తిగా ఎదిగాడు హరగోవింద్ ఖొరానా. హరగోవింద్ ఖొరానా (9 జనవరి 1922- 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారత దేశములోని పంజాబ్ రాష్ట్రమునకు చెందిన రాయపూరు అనే గ్రామములో జన్మించాడు (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది). తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి.

అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్ లో చిన్నతనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడైన హర్ గోవింద్ చెట్టు కింద గుమిగూడిన ముల్తాన్ లోని దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాల నుండి తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు. పంజాబ్ విశ్వ విద్యాలయము, లాహోర్ (ప్రస్తుతం పాకిస్తాన్) 1943 లో బీ.ఎస్సీ 1945లో ఎం.ఎస్సీ పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వ విద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పీ.హెచ్.డీ పట్టా పొందాడు. సేంద్రీయ కెమిస్ట్రీలో డాక్టరేట్ పొందిన తరువాత, ప్రొఫెసర్ వ్లాదిమిర్ ప్రిలాగ్‌తో కలిసి తదుపరి రెండు సంవత్సరములు పని చేయడానికి జూరిచ్ వెళ్లాడు. వ్లాదిమిర్ ఒక గురువుగా వ్యవహరించాడు, అలా సైన్స్ పట్ల తనకున్న ప్రేమను హరగోవింద్ ఖొరానా మరింత పెంచుకున్నాడు. 1951-52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయములో మాంస కృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధించిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడా లోని బ్రిటిష్ కొలంబియా (వ్యంకూవర్) విశ్వ విద్యాలములో చేరాడు. అక్కడ అతను తన %ణచీూ% పరిశోధనను ప్రారంభించాడు. అటు పిమ్మట 1960 లో అమెరికా లోని విస్కాన్సిన్ విశ్వ విద్యాల యములో (మెడిసన్) ఆచార్య నిగా చేరాడు.1966 లో అమెరికన్ పౌరసత్వం పొందాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశాచుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయన శాస్త్ర ఆచార్యునిగా చేరాడు. 2007లో పదవీ విరమణ చేశాడు. అప్పటి నుండి గౌరవ ఆచార్యునిగా పరిశోధనలు సాగించాడు.జీవ శాస్త్రవేత్తలు ఎప్పటినుండో ఎదుర్కొంటున్న ప్రశ్న.. ప్రయోగశాలలో జీవాన్ని కృత్రిమంగా సృష్టించడం సాధ్యమేనా? ఈ దిశలో వంశ పారంపర్యముగా సంక్రమించు జీవ నిర్మాణానికి దోహదం చేసే "కృత్రిమ జీన్"ను సృష్టించ గలిగాడు. ఈ ఆవిష్కరణ జెనెటిక్ ఇంజనీరింగ్ అనే నూతన శాస్త్ర అధ్యయనానికి దారి తీసింది. ప్రతి అమీనో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందు పరచడి ఉన్నదని ఖొరానా కనుక్కొన్నాడు. వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డీఎన్ఏ ) ముక్కను ప్రయోగ శాలలో మొదటిసారిగా సృష్టించాడు. డీఎన్ఏ ముక్కలను అతికించు డీఎన్ఏ లిగసే అనబడు ఎంజైమును కనుగొన్నాడు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968 లో వైద్య శాస్త్రములో నోబెల్ బహుమతి లభించింది. రాబర్ట్ హెూలీ, మార్షల్ నైరెన్‌బర్గ్‌లతో కలిసి అందుకున్నాడు. 1952లో స్విస్ జాతీయురాలైన ఎలిజబెత్ సిబ్లర్ ను వివాహ మాడాడు. వీరికి ముగ్గురు పిల్లలు: జూలియా ఎలిజబెత్, ఎమిలీ యాన్నె మరియూ డేవ్ రాయ్. మెడిసిన్ లో నోబెల్ బహుమతి (1968), గైరిందర్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ అవార్డు, లూయిసా స్థూల హెూర్విట్జ్ బహుమతి, ప్రాథమిక మెడికల్ రీసెర్చ్ ఆల్బర్ట్ లస్కెర్ అవార్డు, విల్లార్డ్ గిబ్స్ అవార్డు పద్మ విభూషణ్ అవార్డులను అందుకున్నాడు. ఖొరానా నవంబర్ 9, 2011 న కంకార్డ్, మసాచుసెట్స్ లో 89వ ఏట సహజ మరణము చెందాడు. ప్రతి అమీనో ఆమ్లపు నిర్మాణ క్రమము మూడు న్యూక్లియోటైడ్ల అమరికతో జన్యువులలో పొందుపరచడి ఉన్నదని ఖొరానా కనుగొన్నాడు.

వరుసగా ఉన్న కృత్రిమ జీన్ (డిఎన్ఏ) ముక్కను ప్రయోగ శాలలో మొదటి సారిగా సృష్టించారు. అలాగే డీఎన్ఏ ముక్కలను అతికించు 'డిఎన్ఏ లిగసె' అనబడుఎంజైమును కనుగొన్నారు. ఈ పరిశోధనల మూలముగా ఆధునిక జీవశాస్త్రములో ఒక విప్లవము వచ్చింది. 1968లో ఫిజియాలజీ/మెడిసిన్‌లో కణాల జన్యు సంకేతాన్ని కలిగి ఉన్న న్యూక్లియిక్ ఆమ్లాలలో న్యూక్లియోటైడ్ల క్రమం, కణాల ప్రోటీన్ల సంశ్లేషణను ఎలా నియంత్రిస్తుందో చూపించే పరిశోధన కోసం 1968 ఫిజియాలజీ లేదా మెడిసిన్ కొరకు నోబెల్ బహుమతిని మార్షల్ డబ్ల్యూ. నైరెన్‌బర్గ్ మరియు రాబర్ట్ డబ్ల్యూ హెూలీలతో కలిసి ఖొరానా నోబెల్ పురస్కారం పంచుకున్నారు.

నోబెల్ బహుమతి పొందిన తరువాత ఒక సందర్భంలో, డాక్టర్ ఖొరానా ఇలా వ్రాశాడు: 'పేదవాడు అయినప్పటికీ, నా తండ్రి తన పిల్లలకు విద్యను అందించడానికి జీవితాన్ని అంకితమిచ్చాడు. సుమారు 100 మంది నివసించే గ్రామంలో ఏకైక అక్షరాస్యత కుటుంబం మేము.' అర్ధ శతాబ్దానికి పైగా, డాక్టర్ ఖొరానా - వేలాది మంది విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించడం ద్వారా, మానవ జ్ఞాన రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించాడు.

# అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు

## మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్.




జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 8 జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని అక్రమించుకున్నారని దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినాయక చవితి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రొడ్డును ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ అయాజ్ అన్నారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేయగా షెడ్ లు పాడవకుండా తొలగించాలని ఇన్ని రోజులు అవకాశం ఇచ్చామని తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని కమిషనర్ అన్నారు. నిరాధార ఆరోపణలు చేయకుండా ఆధారాలతో అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకోవచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట టిపిఓ ప్రదీప్ కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలకు స్టెరిలైజేషన్ కోసం అంతా రెడీ


అదిలాబాద్, నవంబర్ 8 రాష్ట్రంలో 144 మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 2.40లక్షల కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు లక్ష కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. వీధి కుక్కల జనన నియంత్రణకు, రేబీస్ నివారణకు రాష్ట్రవ్యాప్తంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. కుక్కలను స్టెరిలైజేషన్ కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. 100 మున్సిపాలిటీల్లో కుక్కల నియంత్రణకు ఏదో ఒక రూపంలో కార్యక్రమాలు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. 144 మున్సిపాలిటీల్లో 80 కేంద్రాల్లో అనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్లు ఉన్నాయి. మిగిలిన 62 కేంద్రాల్లో ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నారు. ఆసిఫాబాద్, నిర్మల్ కేంద్రాల్లో ఏబీసీసెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయి. షాద్ నగర్, సిరిసిల్ల మున్సిపాలిటీల్లో ఫోర్టబుల్ ఏబీసీ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఆపరేషన్ కార్యక్రమాలు చేపడుతున్నారు. సంగారెడ్డి జిల్లాలోని కందిలో ప్రభుత్వ వెటర్నరీ హస్పిటల్ ను అక్కడి అధికారులు వినియోగించుకుంటున్నారు. కుక్కల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్టు పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.రోడ్లపైన ఆహార పదార్థాలను విసిరేయడం, చెత్త పేరుకుపోవడంతోనే కుక్కల బెడద తీవ్రమవుతోంది. మున్సిపాలిటీల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. కుక్కల బెడద కూడా తగ్గుతుంది. పట్టణం పరిశుభ్రంగా ఉంటే సకల సమస్యలు పరిష్కారమైనట్టే' అని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. ఇదే లక్ష్యంతో పని చేయాలని నిర్ణయించారు. పట్టణాల్లో వీధి కుక్కల బెడద తగ్గించడంతోపాటు కుక్క కాటులపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించారు. ఒక్క మాటలో చెప్పాలంటే 'రేబీస్ ఫ్రీ తెలంగాణ× లక్ష్యంతో పని చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది.కుక్కల నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. బ్లూక్రాస్ సొసైటీ, స్వతంత్ర సొసైటీ, అనిమల్ వెల్ఫేర్ సొసైటీ, నవోదయ వెటర్నరీ సర్వీసెస్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుని ఆపరేషన్లు చేయడం, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది. రేబీస్ నివారణకు తీసుకోవాల్సిన చర్యల్లో ఎన్జీఓలను కూడా భాగస్వాములను చేయనున్నారు.కుక్కల నియంత్రణకు ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. కుక్కల పట్టుకోవడానికి శిక్షణ పొందిన కార్మికులు, పట్టుకోవడానికి సామాగ్రి, వాటిని తరలించడానికి వాహనాలు కచ్చితంగా ఉండాలి. పట్టుకున్న కుక్కలను ఏబీసీ సెంటర్ తరలించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం, తర్వాత వాటికి అవసరమైన ఆహారాన్ని అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. నిధుల కొరత కారణంగా కొన్ని మున్సిపాలిటీల్లో చేయలేకపోతున్నారు. అయితే సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్లు,మున్సిపాలిటీల సేవలను వినియోగించుకోవాలని ఆయా పట్టణాలకు పురపాలక శాఖ సూచించింది. ముఖ్యంగా ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు సమీపంలో దూరంలోనే ఎక్కువగా ఉన్నాయి. దీంతోపాటు జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యలయాలకు సమీపంలోనే ఉన్న మున్సిపాలిటీలు ఏబీసీ సెంటర్ల సేవలను వినియోగించుకునే అవకాశముంది. ఇతర రాష్ట్రాల పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో కుక్కల నియంత్రణ, స్టెరిలైజేషన్, రేబీస్ నివారణ కార్యక్రమాలు మెరుగ్గా ఉన్నాయని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు

# నూజివీడు శ్రీ అన్నపూర్ణ తో రైతుకు లాభం – సాగు రైతు కడతల లక్ష్మణ్




ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 08 : నూజివీడు శ్రీ అన్నపూర్ణ తో రైతులు అధిక లాభం పొందుతారని సాగు రైతు కడతల లక్ష్మణ్ అన్నారు.శుక్రవారం నంబాల గ్రామంలోని వరి పంట పై నూజివీడు కంపెనీలో ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా రైతు కడతల లక్ష్మణ్ మాట్లాడుతూ... రైతులందరూ అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు వారి శ్రీ అన్నపూర్ణ -7373 వాడాలని అన్నారు. ఈ అన్నపూర్ణ ఉప్పర్ ఫైన్ వెరైటీ గలదని దీనికి సస్యరక్షణ తక్కువ ఉంటుందని అన్నారు.గాలికి పడకుండా రైతుకు లాభం జరుగుతుందన్నారు. అనంతరం కంపెనీ ప్రతినిధి వేణుగోపాల్ మాట్లాడుతూ...నూజివీడు అందించిన శ్రీ అన్నపూర్ణ సూపర్ ఫైన్ వెరైటీ 140 రోజులకు పంట కోతకు వస్తుందని రైతులకు వివరించారు. అదేవిధంగా వరి కంకులు ఎక్కువ ఉండంతో అదిక లాభం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిన్న రాష్ట్ర మంత్రి... ఇవాళ కేంద్ర మంత్రి బాబు క్లాస్



విజయవాడ, నవంబర్ 8,మొన్న రాష్ట్రమంత్రి సుభాష్‌కు క్లాస్ తీసుకున్న చంద్రబాబు నేడు రామ్మోహన్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలతో సంబంధం ఉన్న కార్యక్రమాలకు హాజరుకాకపోవడంపై సీరియస్. వేరే కార్యక్రమాలు ఉంటే వర్చువల్‌గానైనా రావాలని హితవు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఇవాళ సబ్‌స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేందమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరుకాలేదు. ఏం జరిగిందని ఆరా తీసిన చంద్రబాబు... ప్రజలతో సంబంధం ఉన్న కార్యక్రమాలకు డుమ్మాకొట్టడం మంచిది కాదని సూచించారు. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ఎక్కడ ఉన్నారని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. విజయవాడలో వేరే కార్యక్రమం ఉందని అక్కడకు వెళ్లారని అధికారులు చెప్పారు. దీనిపై చంద్రబాబు కాస్త అసహనం వ్యక్తం చేశారు. నేరుగా ప్రజలతో సంబంధం ఉండే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టడమేంటని ప్రశ్నించారు. వీలైనంత వరకు ఇలాంటి కార్యక్రమాలకు డుమ్మా కొట్టద్దని సూచించారు. వీలు కాకుంటే వర్చువల్‌గానైనా హాజరైతే మంచిదని హితవు పలికారు. ఈ మధ్య కాలంలో పాలనలో జరుగుతున్న లోటుపాట్లు సరిచేస్తూనే పార్టీ వ్యవహారాలపై కూడా చంద్రబాబు ఫోకస్డ్‌గా ఉంటున్నారు. ఎక్కడ ఎవరు ఏం పని చేస్తున్నారు ప్రజల్లో ఉంటున్నారా లేదా అని ఆరా తీస్తున్నారు. అందులో భాగంగానే మొన్నీ మధ్య మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు క్లాస్ తీసుకున్నారు. నమ్మి పదవులు ఇస్తే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం ఏంటని ప్రశ్నించారు. సభ్యత్వ నమోదు, పట్టభద్రుల ఎన్నికల్లో ఓట్ల నమోదు ప్రక్రియపై రివ్యూ చేపట్టిన సీఎం చంద్రబాబు... మంత్రి సుభాష్ నియోజకవర్గంలో తక్కువ అవ్వడంపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన ఆడియో వైరల్‌గా మారింది.

## మరాఠ ప్రచారానికి పవన్ కళ్యాణ్



విజయవాడ, నవంబర్ 8,మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు జాతీయ పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రులను రంగంలోకి దించాలని ఆలోచన చేస్తోంది బీజేపీ. దీంతో కొంతైనా గట్టెక్కవచ్చని ఆలోచన చేస్తోంది బీజేపీ.రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువు ఉండరు. ఎప్పుడు.. ఎవరు.. ఎటువైపు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి. దేశంలో ప్రధాన రాజకీయ పార్టీల చూపంతా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడ్డాయి.శివసేన, ఎన్సీపీని చీల్చిన బీజేపీ, కొన్నాళ్లు మహారాష్ట్రను తెర వెనుక నుంచి రూలింగ్ చేసింది. ఈ విషయాన్ని రాజకీయ నేతలు ఓపెన్‌గా చెబుతున్నారు. ఈ పీఠాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని ఆలోచన చేస్తున్నారు కమలనాథులు.బుధవారం ఢిల్లీ వెళ్లిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేంద్ర మంత్రి అమిత్ షా దాదాపు గంటకు పైగా సమావేశమయ్యారు. ఇద్దరి మధ్య మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించే ప్రధాన చర్చ జరిగిందని ఢిల్లీ పొలిటికల్ సమాచారం.మహారాష్ట్రలో తెలుగు ప్రజలు దాదాపు 40 నియోజకవర్గాల్లో ప్రభావితం చూపుతారట. ఈ క్రమంలో కూటమి నేతలు ప్రచారం చేస్తే బాగుంటుందని అమిత్ షా సూచన చేశారట. అందుకు పవన్ సానుకూలం గా స్పందించినట్టు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్‌తోపాటు టీడీపీ నేతలు ఎవరైనా హాజరవుతారా? లేదా? అన్నది చూడాలి.సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో బీజేపీ తరపున మంత్రి నారా లోకేష్ ప్రచారం చేశారు. ఇప్పుడు ఆయన చేసే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ నుంచి స్టార్ క్యాంపెయినర్ సీఎం రేవంత్‌రెడ్డి రేపో మాపో ప్రచారంలోకి దిగబోతున్నారు.ముఖ్యంగా తెలుగు ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో రోడ్ షో, సభలకు హాజరుకావచ్చని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ లెక్కన మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ డిప్యూటీ సీఎం పవన్ అన్నట్లుగా ప్రచారం సాగవచ్చని అంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు.

## టీడీపీ ఆపరేషన్ గుడివాడ ...

విజయవాడ, నవంబర్ 8,గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ప్రతిష్ఠాత్మకమైంది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ స్వస్థలమైన ఆ సెగ్మెంట్‌పై తిరిగి పట్టు సాధించిన టీడీపీ దాన్ని మరింత బిగించేందుకు సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. 1983లో ఎన్టీఆర్ గుడివాడ నుంచి గెలిచిన నాటి నుంచి మధ్యలో ఒక్క 1989 ఎన్నికలు మినహా 2009 వరకు అక్కడ టీడీపీ జెండానే ఎగురుతూ వచ్చింది. 2004 లో తొలిసారి టీడీపీ టికెట్ మీద ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని 2009లో రెండోసారి కూడా తెలుగుదేశం ఎమ్మెల్యే గానే అసెంబ్లీలో అడుగుపెట్టారు. తర్వాత పార్టీ మారి టీడీపీ రెబల్ అవతారమెత్తారు. వైసీపీలో చేరి 2014, 2019 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున వరుసగా గెలిచిన కొడాలి నాని.. గుడివాడ నాని అనిపించుకున్నారు.గుడివాడలో కొడాలి నాని తనదైన శైలిలో ముందుకు వెళ్లడం.. అంతే కాకుండా చంద్రబాబు, లోకేష్ టార్గెట్‌గా ప్రయోగించిన బూతుపురాణం టీడీపీ అధిష్టానానికి మింగుడుపడని వ్యవహారంగా మారింది. కొడాలి నాని అటు చంద్రబాబు, లోకేశ్‌లతో పాటు పవన్‌కళ్యాణ్‌లను వ్యక్తిగతం దూషిస్తూ, ప్రదర్శించిన దూకుడుతో తెలుగుదేశం పెద్దలు కూడా గుడివాడను సీరియస్‌గా తీసుకున్నారు. అక్కడ కొడాలిని ఓడించటం సాధ్యం కాదన్న పరిస్థితిని మార్చేసి ఆయన్ని ఓడించడం ద్వారా ఫస్ట్ టాస్క్ పూర్తి చేశారు.అయితే ఇక్కడితో ముగిసి పోలేదని తదుపరి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లుగా తెలుస్తోంది. కొడాలి నానిని ఓడించడం కోసం కళ్ళు కాయల కాసేలా ఎదురుచూసి గత ఎన్నికల్లో ఆ లక్ష్యాన్ని సాధించింది టీడీపీ.. ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్నారై వెనిగండ్ల రాము అండ్ టీం రెండేళ్ల పాటు చేసిన గ్రౌండ్ వర్క్‌తో పాటు వైసీపీ వ్యతిరేకత కూడా టీడీపీకి కలిసి వచ్చింది. కొడాలి నాని ఓడిపోవడంతో ప్రస్తుతం గుడివాడ వైసీపీ క్యాడర్ కూడా సైలెంట్ అయింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ అప్పుడు వైసీపీ నుంచి గెలిచిన కొడాలి నాని వర్గం దూకుడుగానే వ్యవహరించింది.ఇప్పుడా పరిస్థితి గుడివాడలో కనపడటం లేదు. కొడాలి నాని కూడా గుడివాడలో ఎక్కువగా అందుబాటులో ఉండకపోవడంతో ఆయన వర్గంతో పాటు వైసీపీ క్యాడర్ డైలామాలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో కీలకంగా వ్యవహరించిన నియోజకవర్గ, మండల స్థాయి నేతలు టీడీపీ బాట పడుతున్నారు. ఆ క్రమంలో టీడీపీ నాయకత్వం కూడా గుడివాడలో వైసీపీని పూర్తిగా ఖాళీ చేయించడానికి ప్లాన్ చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. అందుకు గుడివాడ మున్సిపల్ ఎన్నికలు ముహూర్తంగా నిర్ణయించుకున్నట్లు లోకల్ గా పెద్ద చర్చ నడుస్తుంది.గతంలో అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగినా కొన్ని న్యాయపరమైన చిక్కుల కారణంగా గుడివాడలో జరగలేదు. దీంతో రెండు లేదా మూడు నెలల్లో గుడివాడ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించే అవకాశముందంటున్నారు. ఆ ఎన్నికల్లోవైసీపీ తరఫున ఎవరు పోటీ చేయకుండా నోటిఫికేషన్ సమయానికి అంతా టీడీపీలో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా మున్సిపల్ ఎన్నికలు కొడాలి నాని పర్యవేక్షణలో జరగగా ఈసారి ఆయన ఎంతవరకు యాక్టివ్ పార్ట్ తీసుకుంటారనేది చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ మళ్లీ ఆయన క్రియాశీలకంగా మారాలనుకున్నా.. వైసీపీని పూర్తిగా ఖాళీ చేయిస్తే ఆయనేమీ చేయలేరన్నది టీడీపీ స్కెచ్‌గా కనిపిస్తుంది. 20 ఏళ్ల తర్వాత కొడాలి నాని గుడివాడలో ఓడిపోవడంతో ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా పట్టు బిగించాలని టీడీపీ పక్కా స్కెచ్ గీస్తుందంటున్నారు. మరి గుడివాడలో కొడాలి నాని పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉంటుందో చూడాలి.

## మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సంబరాలు

నాందేడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం అర్ధరాత్రి మంత్రి సీతక్క కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్డే టూ యు రేవంతన్న. మహారాష్ట్రలో రేవంత్ అన్న బర్త్ డే జరుపుకోవడం ఆనందంగా ఉంది . మహారాష్ట్ర ఎన్నికల్లో ఉన్నందున సోదరుడు రేవంత్ రెడ్డి జన్మదిన రాష్ట్రంలో నిర్వహించుకోలేకపోతున్నాం . రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిలో ఉండాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## బూమ్ రాంగ్ అవుతున్న చెవిరెడ్డి వ్యూహాలు



తిరుపతి, నవంబర్ 8, మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి అనుచరుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనదైన శైలిలో చంద్రగిరి నియోజకవర్గంలో రాజకీయం నడిపారు.. విభజించి పాలించే పద్ధతితో హడావుడి చేశారు . అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్న టైపులో ఆయన వ్యవహారం నడిచింది. జగన్ హయాంలో ఆర్థికంగా కూడా బలోపేతం అయ్యారు. ఏపీ, తెలంగాణల్లో వైసీపీ, బీఆర్ఎస్ నేతలకు ఆప్తుడిగా వ్యవహరించాడు. సోషల్ మీడియాలో సొంత వ్యవస్థ ఏర్పాటు చేసుకుని సర్వేల పేరుతో రెండు పార్టీల అధోగతికి కారణమైన లీడర్ ఆయనవైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తాను అనుకున్నది అనుకున్నట్లు చేసిన చేవిరెడ్డికి .. అధికారం కోల్పోవడంతో బ్యాడ్ టైమ్ స్టార్ అయిందన్న టాక్ నడుస్తుంది. దానికి తగ్గట్లే సోషల్ మీడియా వేదికగా ఆయన వేస్తున్న రాజకీయ ఎత్తుగడలు ఇప్పుడు బూమరాంగ్ అవుతున్నాయి . అసలక్కడ ఏమీ లేకుండానే.. కూటమి ప్రభుత్వ పాలనలో ఏదో జరిగిపోతుంది, బ్రహ్మాండం బద్దలు అయిపోతుందన్నట్లు ఆయన టీమ్ పెడుతున్న పోస్టులు ఆయనకే రివర్స్ అవుతూ సొంత పార్టీలో కూడా పరువు పోగొట్టుకుంటున్నారు.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తన కార్యకర్తల మీద దాడులు జరుగుతున్నాయి అంటూ తన టీమ్‌తో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించారు. అయితే ఎక్కడా ఎలాంటి అలికిడి లేకపోవడంతో సైలెంట్ అయ్యారు. మరోవైపు జిల్లాలోని ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల పెత్తనం ఎక్కువైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించారు. చివరకు దానికి సంబంధించి సోషల్ మీడియా అడ్మిన్ ల మీద కేసులు నమోదయ్యే పరిస్థితి వచ్చింది.తాజాగా చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ హయాంలో నియమితులై ఇప్పటికీ పనిచేస్తున్న అధికారుల బదిలీలు జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో తన వాడంటూ ఒక్కరు కూడా నియోజకవర్గంలో లేకపోవడంతో చెవి రెడ్డి ఇబ్బంది పడిపోతున్నారంట. దాంతో పాటు ఓటర్ల జాబితాకు సంబంధించిన కేసుతో పాటు తుడా నిధుల దుర్వినియోగంపై జరుగుతున్న విచారణలు కూడా తలనొప్పిగా మారుతున్నాయి . నకిలీ ఓటర్ల నమోదు కేసుపై సిఐడి విచారణ జరుగుతుంది.ఓటర్ల జాబితా అవకతవకల్లో చెవిరెడ్డికి సహకరించిన అధికారులను ప్రభుత్వం పక్కన పెట్టింది. సీఐడీ విచారణతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వారంతా.. మీ వల్ల మేము ఇబ్బంది పడుతున్నామంటూ చెవిరెడ్డి చుట్టూ తిరుగుతూ మొత్తుకుంటున్నారంట. వాళ్లంతా అప్రూవర్లుగా మారితే తన పరిస్థితి ఏంటని టెన్షన్ పడిపోతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపుతన్నట్లు కనిపిస్తున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టడానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబాన్ని టార్గెట్‌గా చేసుకొని సోషల్ మీడియాలో రాజకీయం మొదలు పెట్టారు.ఎర్రవారిపాలెం మండలంలో మైనర్ బాలిక పై అత్యాచారం జరిగిందని హడావిడి చేశారు. పదో తరగతి విద్యార్థిని పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా ఏదో గొడవ జరిగితే ఆ అమ్మాయిపై అత్యాచారం జరిగిందని వైసీపీ సోషల్ మీడియా తెగ హడావుడి చేసింది. చెవిరెడ్డికి చెందిన వైసిపి సోషల్ మీడియాలో ఆ అసత్య ప్రచారం మొదలవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒకింత కలకలం రేగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏదైనా దుర్ఘటనలు జరిగితే మైనర్ బాలిక సంబంధించిన ఫోటోలు గాని వీడియోలు గాని బహిర్గతం చేయకూడదు.అయితే చెవి రెడ్డికి సంబంధించిన సోషల్ మీడియాలో ఎర్రవారిపాలెం కు చెందిన బాలిక వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేశారు. అమ్మాయిపై అత్యాచారం జరిగిపోయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.. ఈ నేపథ్యంలో రుయా ఆసుపత్రికి లో అమ్మాయికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే ఎలాంటి అత్యాచారం జరగలేదు.. కేవలం దాడి మాత్రమే జరిగిందని నిర్ధారించారు. అయితే అప్పటికే పెద్ద సంఖ్యలో వైసీపీనేతలు ఆస్పత్రి వద్ద చేరుకొని హడావిడి చేశారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, తిరుపతి ఇన్చార్జి భూమన అభినయ్ రెడ్డి ,మాజీమంత్రి రోజా, చెవిరెడ్డి చిన్న కుమారుడు దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారు.అమ్మాయిని పరామర్శించిన వీడియోలను తెగ ఫోకస్ చేసుకున్నారు. అయితే ఎస్పీతో పాటు ప్రజా సంఘాలు వైసిపి తీరును తప్పు బట్టాయి. ఎస్పీ అయితే సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ యావత్తు తతంగానికి చెవిరెడ్డి టీమ్ సోషల్ మీడియాలో ప్రదర్శించిన అత్యుత్సాహమే కారణమని చివరికి తేలడంతో వైసీపీ పెద్దలు ఆయన్ని చీవాట్లు పెట్టారంట. హడావుడిగా ఆందోళన పేరుతో రోడ్డెక్కిన వైసీపీ నేతలు కూడా చెవిరెడ్డి నిర్వాకంపై చిర్రుబుర్రులాడారంట. అది ముందే ఎక్స్‌పెక్ట్ చేశారేమో చెవిరెడ్డి మాత్రం ఆ తతంగం నడిచినప్పుడు రుయా అసుపత్రి చుట్టుపక్కలకు కూడా రాలేదు.

## చిన్నారులపై దాడులు ఆగేదెన్నడు...

కాకినాడ, నవంబర్ 8, ఏపీలో మహిళలపై రోజురోజుకు అకృత్యాలు పెరిగిపోతున్నాయి. అడ్డూ, అదుపు లేకుండా ప్రతిరోజు ఎక్కడో ఓ చోట అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకొచ్చినా.. వారిపై అఘాయిత్యాలు ఆగడం లేదు. స్త్రీలు ఒంటరిగా కనిపిస్తే చాలు లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఒక ఘటన మరవక ముందే మరో ఘటన జరుగుతుండటం ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.మొన్న చిత్తూరు జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై హత్యాచారం ఘటన మరవక ముందే నెల్లూరులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆరో తరగతి బాలికపై ఆటో డ్రైవర్ లైంగిక దాడి ఘటన సంచలనంగా మారింది. చాక్లెట్లు, తినుబండారాలు కొనిస్తూ, రీల్స్ చేపిస్తానని బాలికకు దగ్గరై.. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు ఓ కామాంధుడు. బాలిక తల్లి ఫిర్యాదుతో ఆటో డ్రైవర్ ఆలీపై ఫోక్సో కేసు నమోదు చేశారు నవాబుపేట పోలీసులు.ఏపీలో ఇటీవల చోటు చేసుకుంటున్న ఘటనలు ప్రభుత్వానికి, పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు ఏ నిమిషం ఎలాంటి వార్త వినాల్సివస్తుందోనన్న భయం మొదలైంది. ఇంటి ముందు ఆడుకునే చిన్నారుల నుంచి పండు ముసలివాళ్ల వరకు ఆగడాలు ఆగడం లేదు. ఇలాగే గత నెల కామాంధుల చేతిలో ఓ మహిళ బలైంది. బతుకుదెరువుకోసం పొట్ట చేతపట్టుకుని వచ్చిన అమాయకురాలిని దుర్మార్గులు దారుణంగా అత్యాచారం చేసి హతమార్చారు. ఈ ఘటనతో కూలీకి వెళ్లే మహిళలలు పనికి వెళ్లాలంటే వణుకు పుట్టించేలా చేసింది.ఇక స్కూల్ కు వెళ్లాల్సిన పిల్లల విషయంలో కూడా అభద్రత భావం ఏర్పడింది. ఏ వైపు నుంచి ఏ రాక్షసుడు వచ్చి కాటేస్తాడో అన్న టెన్షన్ మొదలైంది. మరోవైపు ఈ అత్యాచారాల ఘటనలు పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారాయి. వరుస ఘటనలతో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైసీపీ నాయకులు చంద్రబాబు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మహిళలపై జరిగిన అఘాయిత్యాలు లెక్కలతో సహా వైసీపీ బయటపెట్టింది.శాంతిభద్రతలను గాలికి వదిలేశారని.. రాష్ట్రంలో వరుసగా చిన్నారులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే కనీసం వారి గోడు వినే ఓపిక కూడా ఈ ప్రభుత్వానికి లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. మరోవైపు వారి మాటలకు అదే రేంజ్ లో కౌంటర్ ఇస్తోంది అధికారపక్షం. గత పాలనలతో ఇంతకన్న ఎక్కువగానే ఘటనలు జరిగాయని చిట్టా విప్పుతోంది. పొలిటికల్ వాదనలు పక్కకు పెట్టి.. మాకు న్యాయం చేయండి మాహాప్రభో అని మొత్తుకుంటున్నారు బాధితులు, వారి కుటుంబాలు.ఇలా వరుస అత్యాచారం లాంటి భయంకరమైన, దారుణమైన ఘటనలు మహిళలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఖాళీ ప్రదేశాలు, నిర్మానుష్యమైన ప్రాంతాలు, రోడ్లపై.. పోలీసులు మరింత ఫోకస్ పెట్టాలి కోరుతున్నారు మహిళలు. గస్తీ పెంచడంతో పాటు నేరస్థులకు కఠిన శిక్షలు వేయడం ద్వారా కొంతమేర మహిళలపై నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు. అంతే కాకుండా మహిళలపై దారుణమైన నేరాలకు పాల్పడేవారికి.. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన శిక్ష పడేలా చూడాలని కోరుతున్నారు.

## ఆ ఇద్దరూ అంతేనా...

హైదరాబాద్, నవంబర్ 8, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిపోయాయి. అంతకు ముందు ముఖ్యమంత్రులుగా ఉన్న వారు ఇద్దరూ మాజీలుగా మారిపోయారు. అయితే ఇద్దరికీ అసెంబ్లీ సమావేశాలకు రావడానికి మాత్రం తీరిక ఉండటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రతిపక్షాన్ని శాసనసభలో ఒక ఆటాడుకున్న ఈ నేతలిద్దరూ ఇప్పుడు అసెంబ్లీ అంటేనే భయపడిపోతున్నారు. ఒకరు ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ కాగా, మరొకరు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ లు. ఇద్దరూ అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూనే వస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వస్తే అధికార పక్షం నుంచి తాము విమర్శలను, సెటైర్లను ఎదుర్కొనాల్సి వస్తుందన్న కారణంతోనే ఇద్దరు నేతలు దూరంగా ఉండిపోతున్నారు. అయితే శాసనసభకు వచ్చి తమ గళం వినిపించాల్సిన నేతలు ఇద్దరూ ఇలా వ్యవహరించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ ఇద్దరూ అధికారంలో ఉన్నప్పుడు ఒక రేంజ్ లో వ్యవహరించారు. అంతా తామే అయినట్లు సభను నడిపారు. నాడు తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలు సభకు హాజరయ్యారు. అలాగే ఏపీలోనూ చివరి సమావేశాల వరకూ చంద్రబాబు నాయుడు సభలకు వచ్చి తమ పార్టీ తరుపున నిరసన గళం వినిపించారు. టీడీపీ ఎమ్మెల్యేలు ఠంఛనుగా సభకు వచ్చేవారు. అలాగే నాడు ఇప్పుడు బీఆర్ఎస్ శాసనసభ్యులు సభకు వస్తున్నారు. కానీ పార్టీ చీఫ్‌లు మాత్రం సభకు గైర్హాజరవుతున్నారు. సభకు వచ్చినంత మాత్రాన జరిగే నష్టం లేదు. ఏదైనా జరిగితే ఎంతో కొంత ప్రయోజనమే ఉంటుంది. అధికార పార్టీ సభలో శృతి మించి విమర్శలు చేసినా సానుభూతి పుష్కలంగా వస్తుంది. ఆ ఛాన్స్ ను ఇద్దరు నేతలు మిస్ చేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ సభకు వచ్చి కూర్చుంటే ఆ హుందాతనం వేరేగా ఉంటుంది. ఒకవేళ అధికార కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేసినా అతి తనకు అనుకూలంగా మలచుకునే వీలుంది. అలాగే జగన్ కూడా అంతే. పదకొండు మంది సభ్యులయితేనేం. తమ గళాన్ని వినిపించి వాకౌట్ చేసి బయటకు రావచ్చు. కానీ ఏపీలో జగన్, తెలంగాణలో కేసీఆర్ లు ఇద్దరూ అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరయి తప్పు చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో వారి పార్టీ కార్యకర్తలే కామెంట్స్ పెడుతున్నారు.

# దీర్ఘకాలిక సమస్యలపై టీటీడీ బోర్డు దృష్టి

తిరుమల, నవంబర్ 8, తిరుమల.. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన పుణ్యక్షేత్రం. అత్యంత పవిత్రమైన ఆలయం. ప్రపంచం నలుమూల నుంచి భక్తులు వచ్చే ఆధ్యాత్మిక ప్రదేశం. అందుకే.. తిరుమలని ఆధ్యాత్మిక రాజధాని అని కూడా పిలుస్తారు. ఇదంతా.. తిరుమలకు ఉన్న ప్రాశస్త్యం. అలాంటి.. తిరుమల కొండపై గత ఐదేళ్లలో జరగరానివన్నీ జరిగాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీసే నిర్ణయాలెన్నో తీసుకున్నారని.. భక్తుల నుంచి అనేక విమర్శలు, అసహనం వ్యక్తమయ్యాయి.

మొత్తంగా తిరుమలలో వ్యవస్థ అంతా దెబ్బతిందనే అభిప్రాయాలు వచ్చాయ్. వీటన్నింటికి మించి.. తిరుమల ప్రసాదంలో కల్తీ ఆరోపణలపై రేగిన దుమారం అంతా ఇంతా కాదు. దేశం మొత్తం.. దీనిపై చర్చ జరిగింది. మళ్లీ.. అలాంటి వివాదాలకు తావు లేకుండా చూసుకోవడమే కాదు.. తిరుమల పవిత్రతను కాపాడేలా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందనేదే ఇప్పుడు ప్రధానమైన డిమాండ్. ముఖ్యంగా.. టీటీడీలో పనిచేసే అన్యమతస్తుల్ని తప్పించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయ్.ఎంతోమంది ఆశావహులు, మరెంతో మంది ప్రముఖులు.. టీటీడీ బోర్డు ఛైర్మన్ పదవికి పోటీ పడ్డా.. పాలకమండలి ఛైర్మన్ హోదాలో స్వామివారికి సేవ చేసే భాగ్యం బీఆర్ నాయుడికే దక్కింది. ఆయన కూడా.. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, ప్రక్షాళన చేసేందుకు.. పక్కా ప్రణాళికతోనే ఉన్నట్లుగా కనిపిస్తోంది. తన ఎజెండా తనకుందని.. తిరుమల పవిత్రతని కాపాడేందుకు ఏం చేయాలో తనకు తెలుసని చెబుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత అనేది.. కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రధానమైన అంశం. సీఎం చంద్రబాబుకు కూడా ఇది టాప్ ప్రయారిటీ. టీటీడీలో పాలన అత్యంత పారదర్శకంగా ఉండాలన్నదే ఆయన ఆలోచన. దానికోసమే.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే తిరుమలలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు చంద్రబాబు. ఇప్పుడు.. కొత్తగా ఎన్నికైన పాలకమండలికి ఏ రకమైన సవాళ్లు ఎదురవబోతున్నాయన్నదే ప్రధానమైన చర్చ.గత ప్రభుత్వం తిరుమలలో అనేక అరాచకాలకు పాల్పడిందనే ఆరోపణలున్నాయ్. ఐదేళ్లుగా తిరుమలకే వెళ్లలేకపోయానని.. టీటీడీ బోర్డు నూతన ఛైర్మన్ బీఆర్ నాయుడు చెబుతున్నారు. కలియుగ వైకుంఠం తిరుమల పవిత్రతను కాపాడటమే తన లక్ష్యమని చెబుతున్నారు. అంతేకాదు.. భక్తులకు సంతృప్తికరమైన స్వామివారి దర్శనం కల్పించడంతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే.. టీటీడీ బోర్డు ప్రధాన లక్ష్యం కాబోతోంది. అయితే.. కొత్త పాలక మండలికి.. తిరుమలకు వచ్చే సాధారణ భక్తులే తొలి ప్రాధాన్యంగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య చాలా వరకు తగ్గింది. ప్రస్తుతం రోజుకు 70 వేల మంది వరకు స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ సంఖ్యను.. రోజుకు లక్ష మందికి దర్శనం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో పనిచేసిన కొందరు ఐఏఎస్ అధికారులు కూడా లక్ష మంది భక్తులకు.. స్వామి దర్శనానికి కల్పించే పద్ధతులపై అధ్యయనం చేయాల్సి ఉంది.ముఖ్యంగా.. కిలోమీటర్ల కొద్దీ భక్తులు బారులు తీరడం, షెడ్లలోనూ, బయట వేచి ఉండే పరిస్థితి లేకుండా.. వీలైనంత వేగంగా దర్శనం కల్పించేందుకు అవసరమైన వసతుల్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు. భక్తులకు గంటలోపే దర్శనం జరిగేలా ఎలాంటి విధానం అమలు చేయాలన్న దానిపై దృష్టి పెట్టాలంటున్నారు. టైం స్లాట్ పద్ధతిని తీసుకురావడంతో పాటు త్వరితగతిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తున్నారు. 300 రూపాయల దర్శనం టికెట్లను.. ఆఫ్ లైన్‌లోనూ అందుబాటులోకి తీసుకురావాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. అలాగే.. వీఐపీ దర్శనాలు, ప్రజాప్రతినిధుల సిఫారసు లెటర్లను అనుమతించాలనే చర్చ కూడా జరుగుతోందిగత ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పదంగా మారిన శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారంపైనా కొత్త పాలక మండలి దృష్టి సారించాల్సి ఉందని చెబుతున్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల్ని ఇష్టరాజ్యంగా ఖర్చు పెట్టడం, తద్వారా ఎవరికి మేలు జరిగిందన్న విషయాన్ని కూడా కొత్త బోర్డు తేల్చాల్సి ఉంది. టీటీడీ బడ్జెట్‌లో దాదాపు మొత్తం సొమ్ము ఇంజనీరింగ్ పనులకు కేటాయించడంపైనా విచారణ చేపట్టాలంటున్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలు, అందులో దాగి ఉన్న అక్రమాలను బయట పెట్టడంతో పాటు తిరిగి అలాంటి నిర్ణయాలకు తావు లేకుండా చేయడమే కొత్త పాలకమండలి ముందున్న ప్రధానమైన లక్ష్యం.

# కులగణనపై కాంగ్రెస్ ఆశలు

దేశ రాజకీయాలు కుల, మతం మధ్య నలిగిపోతున్నాయి. బీజేపీ చేస్తున్న హిందూత్వ రాజకీయాలకు కులం ద్వారానే కౌంటర్ ఇస్తేనే వర్కవుట్ అవుతుందన్న నిర్ణయానికి వచ్చిన రాహుల్ గాంధీ తమ పార్టీ సింగిల్ ఎజెండాగా కులగణనను తీసుకుని దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులగణనను ప్రతిష్ఠాత్మకంగా చేయిస్తున్నారు. తెలంగాణలో కులగణన ప్రారంభించే ముందు వచ్చి ఆయన ఇచ్చిన సందేశం ఈ విషయాన్ని క్లియర్ చేస్తోంది. కులగణన చేసి రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తామని ఆయన చెప్పడం ఈ వ్యూహంలో భాగం అనుకోవచ్చు. స్వతంత్ర భారతావనిలో జరిగిన ఏ ఎన్నికలను చూసుకున్నా రాజకీయ పార్టీల రాజకీయం, ఎన్నికల వ్యూహాలు మొత్తం కులం ప్రకారమే ఉంటాయి. స్వాతంత్రం వచ్చిన మొదట్లో కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల నుంచి మద్దతు ఉండేది.రాను రాను కాంగ్రెస్ కేవలం ముస్లింలు, దళితల మద్దతునే నిలబెట్టుకోగలిగింది. నిజానికి చాలా రాష్ట్రాల్లో ఈ వర్గాలు కూడా వేరే పార్టీల వైపు వెళ్లిపోయాయి. యూపీ వంటి రాష్ట్రాల్లో అసలు కాంగ్రెస్ కు ఓటు బ్యాంక్ లేకుండా పోయింది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ కనీసం వంద లోక్ సభ సీట్లు గెల్చుకోవడమే ఓ పెద్ద సవాల్ గా మారింది. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా తమ పార్టీని వదిలేసిన కులాలను ఆకట్టుకోవడానికి ఇప్పుడుకొత్తగా ప్రయత్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి అస్త్రమే కులగణన. దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. రిజర్వేషన్లపై యాభై శాతం పరిమితి ఉంది. అందుకే చాలా రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించి చేతులు దులిపేసుకుంటున్నాయి. ఇదే అంశాన్ని పట్టుకున్న రాహుల్ గాంధీ ..తాము అధికారంలోకి వస్తే పార్లమెంట్ చట్టం ద్వారా రిజర్వేషన్ల పరిమితి ఎత్తేసి కులగణన చేపట్టి అందరికీ అవకాశాలు కల్పిస్తామని అంటోంది. రాహుల్ గాంధీ ఈ వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కులాల పరంగా అందరికీ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం కింది కులాలకు రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన జరుపుతుందని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తుందని స్పష్టంచేశారు బీసీ వర్గాలను ప్రధానంగా ఆయన టార్గెట్ చేసుకున్నారు. ప్రతి వర్గం తమ జనాభాఎక్కువ ఉందని తమకు ఇంకా ఎక్కువ అవకాశాలు రావాల్సి ఉందని అనుకుంటూ ఉంటారు. ఖచ్చితంగా రాహుల్ అదే పాయింట్ ను పట్టుకున్నారు. తెలంగాణ కులగణనలో వచ్చే ఫలితాలతో అధికారికంగా రిజర్వేషన్లు కల్పించలేకపోవచ్చు కానీ అనధికారికంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించి తాము చిత్తశుద్ధితో ఉన్నామని నిరూపించి.. దేశవ్యాప్తంగా ఈ మోడల్ చూపించాలని అనుకుంటున్నారు. మరో వైపు తెలంగాణలో గత 5 ఏళ్లలో రుణాలు తీసుకుని ఉంటే.. ఏ అవసరం కోసం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి తీసుకున్నారు..? వంటి వివరాలు పార్ట్–2లో పొందుపరిచారు. కుటుంబ సభ్యులందరి మొత్తం స్థిర, చరాస్తులతో ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తారు. వ్యవసాయ భూములు ఉంటే.. ధరణి పాస్‌బుక్ నంబర్‌తో పాటు భూమి రకం, నీటిపారుదల వనరు, కౌలు సాగుభూమి తదితర వివరాలను సేకరిస్తారు. చివరగా ఎన్యుమరేటర్‌కు అందించిన సమాచారం నిజమని ప్రకటిస్తూ కుటుంబ యజమాని సంతకం చేయాల్సి ఉంటుంది.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చింది..కాంగ్రెస్ పార్టీ. కులగణన చేస్తామంటూ తన మేనిఫెస్టోలో కూడా ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో తీర్మానం చేయడమే గాక, కులగణనకు 150 కోట్లరూపాయలు కేటాయిస్తూ జీవోకూడా జారీ చేసింది రేవంత్ సర్కారు.ఈ సర్వేతో పెనుమార్పులొస్తాయని ప్రభుత్వం చెబుతుంటే..విపక్షాలు మాత్రం పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సర్వే ఎలా సాగబోతోంది? చివరికేం తేలబోతోంది? అన్నది పక్కన పెడితే సర్వే నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాక ఆసక్తికరంగా మారింది.మొత్తంగా కులంతో బలపడాలని కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రజలు ఎంత వరకూ నమ్ముతారో మరి !

# పాలిటిక్స్ లో పవన్ పంథా

విజయవాడ, నవంబర్ 8,ఆయన భగభగమండే భగత్‌సింగ్. తప్పు జరిగితే నిలదీసే వకీల్ సాబ్. జనం తరపున గళమై వాయిస్ వినిపించే జనసేనాని. ఇలా సినిమాల్లో అయినా.. పాలిటిక్స్‌లో అయినా పవన్ పంథానే సెపరేటు. ఆయన ఆలోచనా విధానం అంతకన్నా వేరు. జనం మెచ్చిన నేతగా ఉండాలనేదే ఆయన అభిమతం. అందుకే పదవిలో ఉన్నా లేకపోయినా.. జనసేనానిది జనం గొంతే. ఏపీ ప్రభుత్వంలో కీలక పోస్ట్‌లో ఉన్నా..తన వైఖరిని మాత్రం మార్చుకోవడం లేదు పవన్. పదవి ఉంటే పెదవులు మూసుకుపోతాయి.

రాజకీయాల్లో ఇదో నానుడి ఉంది. అపోజిషన్ లో ఉన్నప్పుడు అందరూ మాట్లాడుతారు. పవర్ లో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యలపై గళమెత్తే వారికే ఓ రేంజ్ ఉంటుంది. అలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ పొలిటికల్ మిస్సైల్. ఆయన రూటు సెపరేటు. పంథా వేరు. ప్రణాళిక వేరు. అపోజిషన్ లో ఉన్నప్పుడే కాదు..ఇప్పుడు అధికారంలో ఉన్నా..తాను ఉన్నత పదవిలో కొనసాగుతున్నా.. తప్పు అనిపిస్తే సెకండ్ థాట్ లేకుండా పబ్లిక్ గానే చెప్పేస్తున్నారు. జనం మెచ్చిన సేనాని అయిన జనసేనాని బిగ్ వాయిస్ వినిపిస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది. హిందుత్వం మీద ఆయన తీసుకున్న స్టాండ్.. వరుసగా ఆయన చేస్తున్న కామెంట్స్‌పై ఎన్నో చర్చలు జరుగుతున్నాయి. అవేవీ ఆయనకు అవసరం లేదు. తానేప్పుడు జనానికి సేనానిగా ఉండాలనేదే పవన్ ఆలోచన.పవన్ దూకుడు ఓ రకంగా హాట్ టాపిక్‌గా మారింది. పిఠాపురం సభలో ఆయన చేసిన కామెంట్స్ ఏకంగా సొంత ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా ఉన్నాయనే విమర్శలు తెరమీదకు వచ్చాయి. అయితే అధికారుల తీరు నచ్చకే పవన్ అలా మాట్లాడారట. ఏదైనా ఇష్యూపై మంత్రులు ఉన్నతాధికారులకు కాల్ చేస్తే కిందిస్థాయి అధికారులకు చెప్తామంటూ లైట్ తీసుకుంటున్నారట. ఇదే పవన్‌కు ఆగ్రహం తెప్పించిందని.. అందుకే ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు. కూటమిలో కుంపటి లేదు.. పవన్‌లో అసంతృప్తి లేదు..తన దృష్టికి వచ్చి ఆవేదన కలిగించిన అంశాలపైనే పవన్ మాట్లాడారని అంటున్నారు.జనసేన అధినేత వరసగా రెండు సభలలో పాత జనసేనానిని గుర్తుకు వచ్చేలా బిగ్ సౌండ్ చేశారు. తొక్కి పట్టి నార తీస్తానంటూ ఏలూరు సభలో విపక్షాలకు గట్టి వార్నింగ్ ఇచ్చేశారు. ఇక లేటెస్ట్ గా పిఠాపురం సభలో స్వపక్షంలోనే విపక్షం అన్నట్లుగా పవన్ మాట్లాడినట్లు చర్చ జరుగుతోంది. లా అండ్ ఆర్డర్ విషయంలో పవన్ గర్జించిన తీరులో చాలా మ్యాటర్ ఉందని అంటున్నారు. తప్పు జరిగితే సొంత ప్రభుత్వం అయినా చూడను అన్న సంకేతాన్ని జనంలోకి పంపించినట్లు స్పష్టం అవుతోంది. సేమ్ టైమ్ అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయని.. ప్రభుత్వ పెద్దలను, మంత్రులను అలర్ట్ చేసే ఉద్దేశం కూడా కనిపిస్తుందంటున్నారు.ఆ మధ్య శ్రీవారి లడ్డూ ఇష్యూ సమయంలో కూడా పవన్ స్టాండ్ టాక్ ఆఫ్ ది కంట్రీ అయిపోయింది. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఉండాలని స్టేట్ మెంట్ ఇచ్చి హాట్ టాపిక్ అయ్యారు. ప్రాయశ్చిత దీక్ష చేసి..తిరుమల కొండ మీదకు కాలినడకన వెళ్లి అందరి దృష్టిని ఆకర్శించారు.

ఇప్పటికీ రెగ్యులర్ గా సనాతన ధర్మం, హిందుత్వంపై స్పందిస్తూనే ఉన్నారు. ఇప్పుడు లేటెస్ట్ గా పబ్లిక్ మీటింగ్ లో అటు విపక్షాన్ని.. ఇటు స్వపక్షాన్ని అందరినీ కార్నర్ చేస్తూ బ్యాలెన్స్ చేస్తున్నారు. అయితే ఏది ఏమైనా చాలా కాలానికి పవన్ లో దూకుడు చూశామని జనసైనికులు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.ప్రభుత్వంలో కీలకంగా ఉన్నా పవన్ తమ తరపున గొంతు విప్పుతున్నారని జనం అనుకుంటున్నారు. అపోజిషన్‌కు చాన్స్ ఇవ్వకుండా ప్రభుత్వంలోనే ప్రతిపక్షంగా ఉంటూ డ్యూయల్ రోల్ పోషించడం ద్వారా పవన్ వైసీపీకి ఝలక్ ఇచ్చారని కూడా అంటున్నారు. ఇక జగన్ కు, షర్మిలకు మధ్య జరుగుతున్న సరస్వతి పవర్ సంస్థ భూములపై రివ్యూ చేసి కూడా సంచలనం సృష్టించారు పవన్. సరస్వతి భూముల్లో అటవీ భూములు ఉన్నాయా అనే దానిపై ఆరా తీశారు. ఇది ఓ రకంగా వైసీపీని ఇరకాటంలో పెట్టింది. ఇలా విపక్షం..స్వపక్షం అనేం లేదు. తన దృష్టికి వచ్చిన ప్రతీ అంశంపై రియాక్ట్ అవుతూ వస్తున్నారు పవన్.మరోవైపు హిందుత్వ సేనానిగా ప్రొజెక్ట్ అవుతున్న పవన్ బీజేపీ పెద్దలతోనూ సఖ్యతతో మెలుగుతున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి సరస్వతి భూముల విషయంపై మాట్లాడినట్లు తెలుస్తోంది. అంతేకాదు త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలో పవన్ బీజేపీ తరపున ప్రచారం చేస్తారని తెలుస్తోంది. ఇలా పవన్ పంథా చాలా సెపరేట్‌గా ఉంటుంది.

# మూసికి నల్గొండ పేరుతో చెక్

హైదరాబాద్, నవంబర్ 8 తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఒక్క అంశం చుట్టూ తిరగడం లేదు. ప్రతి రోజూ రాజకీయం చేసుకోవడానికి చాలా టాపిక్‌లు ఉన్నాయి. వాటిలో ఒకటి మూసి ప్రక్షాళన. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఆరోపణలు..కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలతో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. తాజాగా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రెసివ్ గా ముందుకెళ్తోంది. అందుకు కాంగ్రెస్ పార్టీకి దొరికిన ఆయుధం.. నల్లగొండ. దీంతో బీఆర్ఎస్ కూడా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ సెంటిమెంట్‌ను పండించి.. బీఆర్ఎస్ కు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మూసి ప్రక్షాళనను వ్యతిరేకిస్తే అది నల్లగొండ ప్రజల్ని వ్యతిరేకించినట్లే అన్న భావన తీసుకు వచ్చేందుకు వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పరిధిలో పుట్టిన రోజున రోజు నాడు పాదయాత్ర చేశారు. మూసి ప్రాంత ప్రజలతో పాటు మూసి కాలుష్యం వల్ల పడుతున్న ఇబ్బందుల్ని ఆయన పరిశీలిస్తారు. పాదయాత్రకు నల్లగొండజిల్లాలోని మూసీ ప్రాంతాలను రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగానే ఎంచుకున్నారని అర్థమయిపోతుంది. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నేతలంతా పాల్గొనడంతో పార్టీకి బలం చేకూరినట్లైంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులంతా మూసి ప్రక్షాళనను అడ్డుకంటే నల్లగొండ ప్రజలు ఊరుకోరని హెచ్చరిస్తూ వస్తున్నారు. నల్లగొండ ప్రజల్ని ఎందుకు హింసిస్తారని మూసి విషం ఎందుకు నల్లగొండ జిల్లా ప్రజలు తాగాలని ప్రశ్నిస్తూ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. మూసి నది ఎక్కువగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రవహిస్తుంది. హైదరాబాద్ లో కలిసే మురికి , డ్రైనేజీ అంతా నల్లగొండకే వస్తోంది. దాని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మూసీ ప్రక్షాళన చేయకపోతే ఎక్కువగా నష్టపోయేది నల్లగొండ జిల్లా వాసులేనని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ కూడా ఆత్మరక్షణలో పడినట్లుగా కనిపిస్తోంది. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని దానిలోని దోపిడీకే వ్యతిరేకం అంటున్నారు. అందుకే అడ్డుకుంటున్నామని అంటున్నారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం బీఆర్ఎస్ వాదనను తిప్పి కొట్టేందుకు రెడీ అయ్యారు. అసలు పనులే ప్రారంభించక ముందు ఈ రకమైన దోపిడీ వాదనను ప్రజలు ఎందుకు అంగీకస్తారని.. పనుల్ని అడ్డుకోవడానికే ఇలా చేస్తున్నారని అనుకుంటారని అంటున్నారు. అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకి అయినా నల్లగొండ జిల్లా కీలకం. నల్లగొండ జిల్లాపై ఆశలు వదులుకుంటే..మరోసారి అధికారంలోకి రావాలన్న కల చెదిరిపోతుంది. అందుకే మూసి విషయంలో బీఆర్ఎస్ రాజకీయాన్ని కాంగ్రెస్ నల్లగొండ సెంటిమెంట్‌తో ఎదుర్కొంటోంది.

# కీలకంగా మారనున్న జనసేనాని

విజయవాడ, నవంబర్ 8, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మళ్లీ ఎన్నికలకు ముందు తరహా రాజకీయాలను ప్రారంభించినట్లే కనపడుతుంది. ఫుల్లు ఎఫెన్స్ లో కనపడుతున్నారు. నిన్నటి వరకూ తన పని ఏదో తాను చూసుకుంటూ పవన్ కల్యాణ్ పెద్దగా బయటకు కనిపించలేదు. ఆయన తనకు కేటాయించిన శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలను ఆయన పూర్తిగా అధ్యయనం చేశారు. అధికారులతో సమీక్షలు, ఉత్తర్వులకే పరిమితమైన పవన్ కల్యాణ్ నేడు గ్రౌండ్ లోకి ఎంటర్ అయ్యారు. వచ్చీ రావడంతోనే ఇటు కూటమి ప్రభుత్వంపైనా, అటు విపక్షంపైనా విరుచుకుపడుతూ వెళ్లడం దేనికి సంకేతం అన్న చర్చ జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో కూటమిలో ఉంటున్న టీడీపీ నేత చేతిలో ఉన్న హోంశాఖపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖను సరిగా నిర్వహించడంలేదంటూ మండిపడ్డారు. వంగలపూడి అనిత నుంచి తాను హోంశాఖను తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరికలు కూడా జారీ చేశారు. పోలీసు ఉన్నతాధికారుల నుంచి కూటమి పార్టీల నేతల వరకూ పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఏకిపారేశారు. నిజానికి పవన్ కల్యాణ్ కు రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యపై అసంతృప్తి ఉంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నేరుగా చెప్పవచ్చు. లేదంటే మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించవచ్చు. కానీ పవన్ అలా చేయలేదు. జనం సమక్షంలో హాట్ కామెంట్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అసలు కూటమిలో ఏదో జరుగుతుందన్న అనుమానాలను లేవనెత్తారు. ఇక పిఠాపురం నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పర్యటించాల్సి ఉన్నప్పటికీ మరుసటి రోజు పల్నాడు ప్రాంతానికి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సంబంధించిన సరస్వతీ పవర్ భూములను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల విషయాలను పవన్ ప్రస్తావించారు. పేదల భూములను జగన్ బలంవంతంగా సొంతం చేసుకున్నారంటూ మండిపడ్డారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ కంపెనీకి భూముల లీజును యాభై ఏళ్ల పాటు పొడిగించుకున్నారన్నారు. కోడెల శివప్రసాద్ ను ఫర్నిచర్ కోసం వేధించి నాటి ప్రభుత్వం చంపేసిందంటూ పల్నాడు పర్యటనలో వ్యాఖ్యానించారు. భూములు లాక్కున్న వారికి సరస్వతీ పవర్స్ లో ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనంటూ రైతుల వద్ద ఆయన డిమాండ్ చేశారు.డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కల్యాణ్ ఇలా ఆవేశంగా మాట్లాడటం.. తన, తరతమ బేధల్లేకుండా మాట్లాడుతుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. అసలు పవన్ కల్యాణ్ మనస్సులో ఏముందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. 2027 నాటికి తాను కీలకంగా మారాలని పవన్ భావిస్తున్నారా? అన్న అనుమానం మాత్రం కూటమి పార్టీల్లోనూ బయలుదేరింది. ఢిల్లీ నుంచి ఏదైనా సిగ్నల్స్ అందాయా? అన్న చర్చకూడా ఏపీ పాలిటిక్స్ లో జరుగుతుంది. పవన్ కల్యాణ్ ఇన్నాళ్లు మౌనంగా ఉండి, చంద్రబాబు నాయుడుపై ప్రశంసలు కురిపించి కొంచెం ఇమేజ్ తగ్గడంతో తిరిగి దానిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. మొత్తం మీద గత రెండు రోజులుగా పవన్ కల్యాణ్ చేస్తున్న కామెంట్స్, పర్యటిస్తున్న తీరు అనేక అంశాలకు చర్చనీయాంశంగా మారింది.

# ట్రంప్ వెనుక ఎలన్ మస్క్...



న్యూయార్క్, నవంబర్ 8, (న్యూస్ పల్స్)బలహీనుడి వెనుక బలవంతుడు ఉండటం ఆనవాయితీయే. ఫర్ ఏ ఛేంజ్.. ఈసారి బలవంతుడి వెనుక బలవంతుడే ఉన్నాడు. కట్ చేస్తే విజయం కొత్త రికార్డ్ చూసింది. ట్రంప్ విజయం వెనుక వినిపిస్తున్న మాట ఇది. గెలిచింది ట్రంప్ అయినా గెలిపించింది మాత్రం మస్క్. ఏ కష్టమైనా తనను దాటుకునే రావాలి అన్నట్లుగా ట్రంప్ ముందు కోటలా నిలిచిన మస్క్.. ఇప్పుడు అమెరికాలో పొలిటికల్ స్టార్ అయ్యాడు. ఇంతకీ మస్క్ ఫాలో అయిన స్ట్రాటజీ ఏంటి? ట్రంప్ క్యాబినెట్ లో ఆయన రోల్ ఎలా ఉండబోతోందివ్యాపారవేత్త ఆలోచన వెనకే కాదు ఖర్చుల వెనక అడుగుల వెనుక కూడా వ్యాపారమే ఉంటుంది. అలాంటిది ట్రంప్ అధ్యక్షుడిగా గెలవాలని మస్క్ చేసిన ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. ట్రంప్ గెలవాలని మస్క్ కు ఎందుకు ఇంత పట్టుదల? ఆయన ఏం కోరుకుంటున్నారు? వైట్ హౌస్ నుంచి ఆయన ఏం ఆశిస్తున్నారు? ఈ సపోర్ట్ వెనుక మస్క్ భారీ స్ట్రాటజీ ఉందా? అమెరికాను మస్క్ శాసించడం ఖాయమా?ట్రంప్ విజయంలో కీలక పాత్ర పోషించిన మస్క్.. అమెరికా అడ్మినిస్ట్రేషన్ లోనూ కీ రోల్ ప్లే చేయడం ఖాయం. తన క్యాబినెట్ లో మస్క్ కు కీలక హోదా కల్పిస్తామని ట్రంప్ చెప్పేశారు. అదే జరిగితే ఫెడరల్ ఆపరేషన్స్ లో కొత్త శకం మొదలవుతుందనే చర్చ జరుగుతోంది. ట్రంప్ అధికారంలోకి వస్తే 2 ట్రిలియన్ డాలర్లు ఆదా చేయొచ్చని మస్క్ సూచించారు. ఎన్నికల ముందు పదే పదే ఇదే అంశాన్ని ప్రస్తావించారు కూడా. అయితే, గవర్న్ మెంట్ ఎఫిషియన్సీ విభాగానికి అధిపతిగా మస్క్ ను నియమించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ఇదే జరిగితే ఫెడరల్ ప్రభుత్వం నుంచి తన కంపెనీలకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు మస్క్ కు అవకాశం దక్కినట్లే అన్నది మెజార్టీ వర్గాల అభిప్రాయం. ట్రంప్ ను ముందు పెట్టి వెనకాల మస్క్ చక్రం తిప్పే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయనే చర్చ జరుగుతోంది.

# గ్యారంటీపైనే కాంగ్రెస్ ఆశలు

ముంబై, నవంబర్ 8, (న్యూస్ పల్స్) మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి గ్యారంటీ బాట పట్టింది. గెలుపునకు గ్యారంటీలే పనికొస్తాయని మరొకసారి నమ్మింది. కర్ణాటక, తెలంగాణలో తరహాలో మహారాష్ట్రలో ఐదు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రకటించింది. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రకటించినప్పటికీ గెలుపును సాధించలేకపోయింది. అయితే తమను ప్రజలు విశ్వసించినా ఈవీఎంల కారణంగానే తాము ఓటమి పాలయ్యామని ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నమ్ముతుంది.అందుకే కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల్లో ఐదు గ్యారంటీలతో ప్రజల ముందుకు వెళ్లింది. తొలుత గ్యారంటీలపై కొంత ఆలోచించి చివరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఐదు గ్యారంటీలను ప్రకటించారు. ఈ ఐదు గ్యారంటీలను చూసి ప్రజలు తమవైపు మళ్లుతారని భావిస్తుంది. మహారాష్ట్రలో కూటమిగా బరిలోకి దిగుతున్న కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా మారఠా రాష్ట్రాన్ని కైవసం చేసుకోవాలన్న కృత నిశ్చయంతో ఉంది. అందుకోసమే ఐదు గ్యారంటీల పేరుతో ముందుకు వెళ్లింది. ప్రజలు తమను ఆదరిస్తారన్న విశ్వాసంతో ఐదు గ్యారంటీలను మళ్లీ ప్రజల ముందుకు తెచ్చింది.మహారాష్ట్రంలో ఐదు గ్యారంటీలకు భాగ్య లక్ష్మి అని నామకరణం చేసింది. ఈ ఐదు గ్యారంటీలు ఇవీ... 1. మహిళలకు నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. 2. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం 3. మూడు లక్షల వరకూ వ్యవసాయ రుణమాఫీతో పాటు 15 లక్షల వరకూ కుటుంబ ఆరోగ్య బీమా కల్పిస్తామని తెలిపింది. 4. కులగణన చేస్తామని తెలిపింది. 5. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా నెలకు నాలుగు వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపింది. దీంతో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో గెలుపు బాట నిలిచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. ప్రజలు వీరి ఐదు గ్యారంటీలను విశ్వసిస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## 600 కోట్లు సీజ్

మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిర్వహించిన తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. నవంబర్ 6 వరకు మొత్తంగా రూ.558.67 కోట్లు విలువైన నగదు, ఇతర తాయిలాలను సీజ్ చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. సీజ్ చేసిన దాంట్లో రూ.92.47 కోట్లు నగదు కాగా.. రూ.52.76 కోట్ల విలువ చేసే మద్యం, రూ.68.22 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు, రూ.104.18 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.241.02 కోట్ల విలువైన ఉచిత వస్తువులు ఉన్నట్లు పేర్కొంది.ఒక్క మహారాష్ట్రలోనే ఈసీ ఎన్నికల ప్రకటన వెలువడినప్పటి నుంచి దాదాపు రూ.280 కోట్లు స్వాధీనం చేసుకుంది. అటు జార్ఖండ్‌లో ఇప్పటి వరకు రూ. 158 కోట్ల విలువైన మొత్తాన్ని సీజ్ చేశారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే రెండు ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో కలిపి 3.5 రెట్లు పెరిగి మహారాష్ట్ర రూ. 103.61 కోట్లు కాగా, జార్ఖండ్‌కు రూ. 18.76 కోట్లు అని అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# భారత్ కు కలిసివచ్చినట్టేనా

వాషింగ్టన్, న్యూఢిల్లీ, నవంబర్ 8,(న్యూస్ పల్స్) అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. యావత్ ప్రపంచంపై ఆ దేశం ప్రభావం అలాంటిది. 90వ దశకం తర్వాత నుంచి ఆ దేశం భారతదేశంపై చూపే ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ట్రంప్ గతంలోనూ ఒక పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేయడం, కొన్ని అంశాలపై ఆయన నిక్కచ్చి వైఖరి గురించి భారతదేశానికి, అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు ఇప్పటికే తెలుసు కాబట్టి.. "ట్రంప్ గెలిస్తే భారతదేశానికి లాభం.. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు మాత్రం నష్టం" అన్న అభిప్రాయం చాలామందిలో నెలకొంది. ఈ పరిస్థితుల్లో ట్రంప్ విజయం భారత్‌కు వరమా లేక శాపమా అన్న విశ్లేషణ చాలా అవసరం. ముందుగా సానుకూలాంశాలను చర్చించుకుందాం.అమెరికా విదేశాంగ విధానంలో ట్రంప్ ఆసియా దేశాల్లో భారతదేశానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలకులు మాత్రం పాకిస్తాన్‌కు ఇతోధికంగా సహకరిస్తూ పరోక్షంగా భారతదేశానికి నష్టం కలిగిస్తూ వచ్చారు. కానీ ట్రంప్ హయాంలోనే భారత్-అమెరికా సంబంధాలు బలోపేతమయ్యాయి. ఆయన హయాంలోనే అమెరికాతో భారత్ అతి పెద్ద రక్షణ ఒప్పందం చేసుకుంది. అంతేకాదు, మూలనపడ్డ క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్)ని పునరుద్ధరించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి సరిహద్దుల్లో సమస్యలు సృష్టించడంతో పాటు భారత మార్కెట్‌పై గుత్తాధిపత్యానికి ప్రయత్నాలు చేస్తున్న చైనా పట్ల ట్రంప్ అనుసరించే వైఖరి మన దేశానికి కలిసొచ్చే అంశం.భారతదేశానికి చిరకాల మిత్రదేశం రష్యా పట్ల ట్రంప్ వైఖరి డెమోక్రాట్ల మాదిరిగా లేదు. పైగా రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలైన తర్వాత భారత్ ఏ పక్షానికి మద్దతు ఇవ్వకుండా తటస్థ వైఖరిని అవలంబిస్తూ రష్యాతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇది పశ్చిమ దేశాలకు నచ్చలేదు. ఇప్పుడు ట్రంప్ రాకతో ప్రపంచ పరిణామాల్లో చోటుచేసుకునే మార్పులు భారత్‌కు అనుకూలంగా మారతాయని ఆశించవచ్చు. ఎందుకంటే.. ట్రంప్ కూడా భారత్ మాదిరిగానే ఉక్రెయిన్ ? రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలతోనే పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారు.భారత్‌లో ప్రజాస్వామ్యం, మత స్వేచ్ఛ గురించి అమెరికా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఉంటుంది. కానీ ట్రంప్ హయాంలో అలాంటి జోక్యమేదీ కనిపించలేదు. ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. పైగా మోదీ-ట్రంప్ మధ్య వ్యక్తిగత స్థాయిలో కూడా మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల్లో ట్రంప్ కోసం మోదీ అమెరికాలో పరోక్షంగా ప్రచారం కూడా చేశారు. అలాగే గుజరాత్ వచ్చినప్పుడు ట్రంప్ సైతం మోదీని కొనియాడి తమ స్నేహాన్ని చాటుకున్నారు. కాబట్టి రానున్న నాలుగేళ్ల పాటు భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం, వ్యాఖ్యానాలు ఉండబోవని ఆశించవచ్చు.వాణిజ్యం విషయంలో భారత్ విధానాలను ట్రంప్ తప్పుబడుతూ వచ్చారు. భారత్ దిగుమతి చేసుకునే అమెరికా ఉత్పత్తులపై అధిక పన్నులు, సుంకాలు విధిస్తున్నామని, తద్వారా వారి వ్యాపారం సాగడం లేదన్నది ట్రంప్ మనోగతం. అదే సమయంలో భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న సేవలు, వస్తువులపై ఆ దేశం విధిస్తున్న పన్నులు, సుంకాలతో పోల్చితే.. భారత్ విధిస్తున్న పన్నులు చాలా ఎక్కువగా ఉన్నాయని, ఇది వాణిజ్యంలో సమతుల్యత లేకుండా చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. నిజానికి 4 దశాబ్దాల క్రితం అమెరికా వాణిజ్యం ప్రపంచమంతా విస్తరించగా, నేడు అమెరికా మార్కెట్‌ను చైనా ఆక్రమించుకుంది. ఐటీ వంటి సేవా రంగాన్ని భారత్ ఆక్రమించుకుంది. దీంతో స్థానిక పరిశ్రమలకు వ్యాపారం లేకుండా పోయింది. స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. అందుకే భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 20% ఏకరూప సుంకం విధించాలని, చైనా నుంచి వచ్చే వస్తువులపై 60% సుంకం విధించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే భారత జీడీపీ స్వల్పంగా దెబ్బతినే అవకాశం ఉంది. కొందరు ఆర్థికవేత్తల అంచనాల ప్రకారం 2028 నాటికి భారత జీడీపీ 0.1% మేర కుదించుకుపోవచ్చు.ఇది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపే అంశం. అమెరికాలో లక్షల సంఖ్యలో భారతీయులు వర్క్ వీసాపై పనిచేస్తున్నారన్న విషయం అందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా వారిలో దక్షిణాది రాష్ట్రాలవారు, అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందినవారు అధిక సంఖ్యాకులు. భారత్ సహా ఆసియా దేశాల వచ్చేవారు అధిక జీతాలు పొందే ఉద్యోగాలు తన్నుకుపోతున్నారని, కింది స్థాయి ఉద్యోగాలను మెక్సికన్, లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ దేశాలవారు తన్నుకుపోతున్నారని అమెరికా సమాజం భావిస్తోంది. దీంతో స్థానిక అమెరికన్లు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. దేశ జనాభాలో 60% వరకు ఉన్న స్థానిక అమెరికన్లలో ఈ అంశంపై నెలకొన్న అసహనమే ట్రంప్ విజయానికి కారణమైందని కూడా అర్థం చేసుకోవచ్చు. ట్రంప్ గతంలోనూ హెచ్ 1 బి వీసాల జారీ విషయంలో అనేక సరికొత్త ఆంక్షలు తీసుకొచ్చి కఠినతరం చేశారు. అమెరికా వికాసానికి హెచ్ 1 బి ఒక ముప్పుగా మారిందని కూడా వ్యాఖ్యానించారు. అయితే గతంతో పోల్చితే భారతీయ వృత్తి నిపుణుల విషయంలో ఆయన కొంత సానుకూల వైఖరి కనబరుస్తున్నారు. అమెరికాలో శాశ్వత నివాసం కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాసం కోసం ఇచ్చేవి) మంజూరు చేస్తారని ఆశిస్తున్నారు. ట్రంప్ నిలకడ లేని వ్యక్తిగా కూడా పేరొందారు. మిత్ర దేశాలైన జపాన్, సౌత్ కొరియాతోనూ పేచీకి దిగిన సందర్భాలున్నాయి. ఈ పరిస్థితుల్లో ట్రంప్ తమ దేశ వలస చట్టాలు, విధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకొస్తారోనన్న ఆందోళన అక్కడున్న భారతీయులతో పాటు ఆ దేశానికి వెళ్లి స్థిరపడాలని కోరుకుంటున్న భారతీయుల్లో నెలకొంది.

# మూసివేత దిశగా జెట్ ఎయిర్ వేస్

ముంబై, నవంబర్ 8, (న్యూస్ పల్స్) ఒకప్పుడు భారత విమానయాన రంగంలో ఓ వెలుగు వెలిగిన జెట్ ఎయిర్‌వేస్ ఇప్పుడు చరిత్ర పుటల్లో పూర్తిగా కనుమరుగైపోనుంది. ఈ ఎయిర్‌లైన్‌ను పునఃప్రారంభించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి, కానీ ఇప్పుడు సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత అన్ని అవకాశాలు మూతపడ్డాయి. ఇప్పుడు ఈ సంస్థ ఉనికి చరిత్ర పుస్తకాల్లో మాత్రమే కనిపిస్తుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన డివిజన్ బెంచ్ జెట్ ఎయిర్‌వేస్ లిక్విడేషన్ కేసులో తీర్పును వెలువరించింది. కంపెనీ లిక్విడేషన్ అంటే దాని ఆస్తులను విక్రయించడం ద్వారా దాని పూర్తి పరిసమాప్తి. దీని కోసం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీలాట్ ) నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది.వాస్తవానికి జలాన్ కల్రాక్ కన్సార్టియం జెట్ ఎయిర్‌వేస్‌ను పునఃప్రారంభించడానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముందు ఒక పరిష్కార ప్రణాళికను సమర్పించింది. ఈ పరిష్కార ప్రణాళికను నిర్వహించడానికి.. జెట్ ఎయిర్‌వేస్ యాజమాన్యాన్ని జలాన్ కల్రాక్ కన్సార్టియంకి బదిలీ చేయడానికి, నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఒక నిర్ణయాన్ని ఇచ్చింది, దానిని ఇప్పుడు సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీనితో కంపెనీ లిక్విడేషన్‌కు మార్గం ఏర్పడింది. త్వరలోనే కంపెనీకి ఉన్న ఆస్తులన్నీ అమ్మాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

దేశంలోని అతిపెద్ద బ్యాంకు ఎస్ బీఐ నేతృత్వంలోని రుణదాతల బృందం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జెట్ ఎయిర్‌వేస్ రిజల్యూషన్ ప్లాన్‌ను జెకెసికి అనుకూలంగా కొనసాగించాలనే నిర్ణయాన్ని ఎస్‌బిఐ పిటిషన్‌లో సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. రుణాలు ఇచ్చే బ్యాంకులు, దాని కార్మికులు, ఇతర వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థ లిక్విడేషన్ ఉంటుందని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. కంపెనీ ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చే సొమ్మును రుణగ్రహీతల అప్పులు తీర్చేందుకు వినియోగిస్తారు. ఈ కేసులో సుప్రీంకోర్టు కూడా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ నిర్ణయాన్ని మందలించిందిదేశ అత్యున్నత న్యాయస్థానం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం దాని ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, నిర్ణయాన్ని తిరస్కరించింది. రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ తన ముందు పెండింగ్‌లో ఉన్న ఏదైనా కేసు లేదా విషయంలో పూర్తి న్యాయం జరిగేలా ఆదేశాలు, డిక్రీలను జారీ చేయడానికి సుప్రీంకోర్టుకు అధికారం ఇస్తుంది. ఎన్సీలాట్ మార్చి 12న జారీ చేసిన ఆర్డర్‌లో పనిచేయని విమానయాన సంస్థల పరిష్కార ప్రణాళికను సమర్థించింది. దాని యాజమాన్యాన్ని జలాన్ కల్రాక్ కన్సార్టియం కి బదిలీ చేయడానికి ఆమోదం లభించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , పంజాబ్ నేషనల్ బ్యాంక్ , ఏఅ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించాయి. అసెట్ లిక్విడేషన్ ప్రక్రియలో కంపెనీ ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బు నుండి రుణం, ఇతర పెండింగ్ ఖర్చులు చెల్లించబడతాయి.

× సుప్రీం కోర్టులోని ఈ బెంచ్‌లో ఉన్న న్యాయమూర్తులు తీర్పును ఇస్తున్నప్పుడు అనేక ముఖ్యమైన విషయాలపై దృష్టిని ఆకర్షించారు, ఇది రాబోయే సంవత్సరాల్లో ఎన్సీలాట్ కి ఉదాహరణగా ఉపయోగపడుతుంది.

× జస్టిస్ జె.బి. కంటెంట్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడం, సాక్ష్యాలను తప్పుగా చదవడం వంటి కారణాలను దృష్టిలో ఉంచుకుని ఎన్సీలాట్ ఆర్డర్‌ని పార్దీవాలా చెప్పారు. ఎన్సీలాట్ స్థాపించబడిన చట్టపరమైన సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించిందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

× జస్టిస్ జె.బి. పార్దీవాలా మాట్లాడుతూ.. ఈ కేసు కళ్లు తెరిపిస్తుంది. ఇన్సాల్వెన్సీ బ్యాంక్‌రప్ట్సీ కోడ్ (ఎఃఅ) విషయానికొస్తే, అది మనకు చాలా పాఠాలు నేర్పింది.

× పరిష్కార ప్రణాళిక అమలులో వైఫల్యంపై సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది.

× ఈ పథకానికి సంబంధించి, పథకం సందిగ్ధంలో ఉందని ాఃఎ చెప్పవలసి వచ్చింది. షరతులను నెరవేర్చడానికి జలాన్ కన్సార్టియం ఏమీ చేయలేదు.

× రిజల్యూషన్ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి కంపెనీ మొదటి విడతను కూడా జమ చేయలేదు. జెట్ ఎయిర్‌వేస్ దేశంలో పూర్తి క్యారియర్ సేవలను అందించిన మొదటి ప్రైవేట్ విమానయాన సంస్థ. దీని వ్యవస్థాపకుడు నరేష్ గోయల్. దేశంలో వేగంగా మారుతున్న విమానయాన రంగానికి అనుగుణంగా జెట్ ఎయిర్‌వేస్ తనను తాను మార్చుకోలేకపోయింది. చాలా కాలంగా చిన్న విమానాలకు బదులు పెద్ద విమానాల ద్వారా సేవలు అందించారు. అంతే కాదు లీజుకు తీసుకున్న విమానాల చెల్లింపులో కూడా డిఫాల్ట్ అయ్యాడు. ఈ కారణంగా కొంతకాలం తర్వాత కంపెనీ నగదు కొరతను ఎదుర్కొంది.

చివరకు మూతపడింది.మరోవైపు కంపెనీ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన కేసులో ఆయన చాలా కాలంగా ఈడీ కస్టడీలో ఉన్నారు. నరేష్ గోయల్‌కు చెందిన జెట్ ఎయిర్‌వేస్‌కు రూ.6,000 కోట్ల రుణం ఇచ్చినట్లు ఇడి ఆరోపించింది. అందులో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది మాత్రమే కాదు, ఈ డబ్బులో ఎక్కువ భాగం జెర్సీ, బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ వంటి పన్ను స్వర్గధామ దేశాలకు కూడా పంపబడింది.ఎలక్ట్రిక్ వాహనాల నుంచి అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపించడం వరకు మస్క్ కు చాలా వ్యాపారాల్లో భాగముంది. అయితే, అలాంటి వ్యక్తి ఇప్పుడు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ లో భాగమైతే వ్యాపారపరంగా భారీగా ప్రయోజనం పొందే అవకాశాలుంటాయి.

గూఢచారి ఉపగ్రహాల నిర్మాణం కోసం అమెరికన్ స్పై ఏజెన్సీలు భారీ ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఆ బాధ్యతలు తీసుకునేందుకు ఇంకా క్లియర్ గా చెప్పాలంటే ఆ ఒప్పందాలు మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ దక్కించుకోవడం ఖాయం.

# కమలాపురంలో ఏం జరుగుతోంది...

ఖమ్మం, నవంబర్ 8,నే శివయ్యను.. నా మాట వినండి.. లేకుంటే అంతా నష్టమే జరుగుతుందంటూ.. కమలాపురంలో బాలుడు పూనకంతో చెప్పిన మాటలు వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఈ విషయం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు తెలియగా, వారందరూ కమలాపురంకు చేరుకుంటున్నారు. అలాగే ఓ వైపు బాలుడు చెప్పినట్లుగా గ్రామస్తులు 6 అడుగుల గుంతను తీసే పనిలో నిమగ్నమయ్యారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, కమలాపురం గ్రామంలో అశోక్ అనే బాలుడు ఉన్నట్లుండి ఒక్కసారిగా పూనకంతో ఊగిపోయాడు. ఎప్పుడూ లేనివిధంగా అశోక్ పూనకంతో ఊగుతుండగా, కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు అసలు విషయం చెప్పేశారు. ఇంతకు అసలు ఆ బాలుడు ఏమి చెబుతాడోనంటూ అందరూ గుమికూడారు.అశోక్ తన వాక్కు చెప్పడం ప్రారంభించాడు. ఆ వాక్కులో తాను పరమ శివుడినని, తాను చెప్పిన ప్రదేశంలో ఆరడుగుల గొయ్యి తవ్వితే నందీశ్వరుడు, శివుడి విగ్రహాలు బయటపడతాయని చెప్పారు. అసలే కార్తీక మాసం.. పరమ శివయ్యకు ప్రీతికరమైన మాసమిది. అటువంటి మాసంలో బాలుడు పూనకంతో ఊగిపోతూ.. ఆరడుగుల గొయ్యి తవ్వాలని కోరడంతో గ్రామస్తులు చర్చలు సాగిస్తున్నారు. ఈ విషయం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు తెలియడంతో, భారీగా బాలుడి వాక్కు వినేందుకు కమలాపురం చేరుకుంటున్నారు.కమలాపురం గ్రామం సమీపంలో రిజర్వ్ ఫారెస్ట్ ఉంది. అక్కడ గత మూడేళ్లుగా స్థానికులు నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. దీనితో అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగి, ఇది అటవీ శాఖ పరిధిలోకి వస్తుందని, ఖాళీ చేయాలని గ్రామస్థులను కోరుతున్నారు. ఇలాంటి సమయంలోనే గత 5 నెలలుగా అదే గ్రామానికి చెందిన బాలుడు అశోక్ పూనకంతో ఊగుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. రోజూ ఏదో వాక్కు చెబుతుండగా, గ్రామస్తులు భయపడి చివరకు ఓ పూజారిని సంప్రదించారట.అటువంటి సంధర్భంలోనే బాలుడు అశోక్ మంగళవారం పూనకంతో ఊగుతూ, తాను చెప్పిన ప్రదేశంలో ఆరడుగుల గొయ్యి త్రవ్వాలని, అక్కడ నందీశ్వరుడు, పరమశివయ్య విగ్రహాలు బయల్పడతాయని వాక్కు చెప్పాడు. ఇక అంతే గ్రామస్తులు రంగంలోకి దిగి నిన్న కొంత త్రవ్వకం సాగించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఆ ప్రదేశానికి చేరుకొని, ఆ ప్రదేశంలో శివలింగం బయటపడితే గుడి కట్టుకోవచ్చని, రిజర్వ్ ఫారెస్ట్ లో నివాసాలను మాత్రం తొలగించాలని కోరుతున్నారు. ఇది నిన్నటి మాట కాగా, నేడు అధికారుల మాట మారిందని గ్రామస్థులు తెలుపుతున్నారు.స్థానికులు మాత్రం ఇక్కడ ఉపవాసాలు ఉంటూ త్రవ్వకాలు కొనసాగిస్తున్నామని, తాము ఉండే పరిసరాల్లో దేవుడు బయటపడడం తమకు దక్కిన భాగ్యం అంటున్నారు గ్రామస్తులు. కానీ అశోక్ అనే బాలుడు మాత్రం, ఇప్పటికీ పూనకంతో ఊగుతూ అదే ప్రదేశంలో ఉండడం విశేషం. ఓ వైపు ఫారెస్ట్ అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ద్వారా అనుమతి తెచ్చుకొని, త్రవ్వకాలు సాగించాలని మరో వైపు కోరుతున్నారు. మరోవైపు గ్రామస్తులు గుంటను త్రవ్వలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అక్కడ ఉంది. గ్రామస్తులు మాత్రం ప్రొక్లెయిన్ ద్వారా బాలుడు చెప్పిన ప్రదేశంలో త్రవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. మరి చూడాలి అసలు బాలుడి వాక్కు వాస్తవం అవుతుందా.. అలాగే అధికారులు అనుమతులు ఇచ్చి త్రవ్విస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీపై డైలమా

కరీంనగర్, నవంబర్ 8, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి ఉద్యమ సమయంలో స్వామిగౌడ్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీ అధికారికంగా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వచ్చిన ఎన్నికల్లో కూడా పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ ఎన్నికలకు పార్టీ నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఇంకా ఎటూ తేలడం లేదు. మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీష్ రావు, పార్టీ కీలక నేతలు మాజీ ఎంపీలు కల్వకుంట్ల కవిత, జోగినపల్లి సంతోశ్‌లు ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోకే వస్తారు.గులాబీ పార్టీలో కీలక నేతలంతా ఈ ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధి నుంచే ప్రాతినిధ్యం వహిస్తూ..ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఎలా అని గులాబీ నేతల్లో చర్చ జరుగుతుందంట. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యతిరేకతతో పట్టభద్రుల మద్దతు ఉండదని పోటీ చేయలేదు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వ పనితీరుపై ఉద్యోగులు, పట్టభద్రులు అసంతృప్తితో ఉన్నారని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే పోటీ చేస్తే కలసి వస్తుందని భావిస్తున్నారు.ఎన్నికలు జరిగే నాటికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది గడిచిపోతుందని.. అప్పుడు పరిస్థితులు మరింత అనుకూలంగా ఉంటాయని అంచనా వేసుకుంటున్నారు బీఆర్ఎస్ నేతలు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉండి ఎన్నికలకు దూరంగా ఉండటం సరికాదనే అభిప్రాయాన్ని పలువురు గులాబీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. గెలుపు ఓటములు ఎలా ఉన్నా..మండలి ఎన్నికల్లో పోటీ చేస్తే నాలుగు జిల్లాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే అవకాశం ఉంటుందంటున్నారు కొందరు నేతలు. రాజకీయంగా హైదరాబాద్ తర్వాత అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు ఈ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో విజయం సాధించిన అంశాన్ని నేతలు గుర్తు చేస్తున్నారు.అయితే వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బైపోల్ ఓటమి బీఆర్ఎస్‌ను ఆలోచనలో పడేసిందంటున్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతూ వస్తే ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు వెళ్తాయోనన్న డైలమాలో ఉందట. అందుకే కరీంనగర్ గ్రాడ్యుయేట్ సీటులో పోటీపై ఎటూ తేల్చుకోలేకపోతుందట. పార్టీ అభ్యర్థిని అధికారికంగా ఖరారు చేసి సహకరిస్తే తప్ప పోటీ చేసేందుకు నేతలు ఆసక్తి చూపే అవకాశం లేనట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ దగ్గర ఈ అంశంపై కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్నా గులాబీ దళపతి తన నిర్ణయాన్ని మాత్రం ఇంకా స్పష్టం చేయలేదని తెలుస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తు అరెస్టులు

యాదాద్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఉదయం నార్కట్ పల్లిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను ముందస్తు అరెస్ట్ చేసారు. గత కొద్ది రోజులుగా అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఉద్యమం చేస్తుండడం తెలిసిందే. రేవంత్ పర్యటనను అడ్డుకుంటారన్న సమాచారంతో ముందస్తు అరెస్ట్ చేసారు. రామన్నపేట ,చిట్యాల, నార్కెట్పల్లి మండలాల్లో పలువురు బి ఆర్ ఎస్ నేతలు, ప్రజా సంఘాల నేతలను కుడా పోలీసులు అరెస్టు చేసారు.

## సర్వే అనుమానాలను నివృత్తి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కుల గణన సర్వే పై బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వేకు తమ పార్టీ మద్దతు ఉంటుందని కానీ బీసీ, ఎస్.సి, ఎస్.టీ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కులగణనకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్వేకు సంబంధించి ప్రజల్లో నేతల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంతో పాటు క్యాబినెట్ పైన ఉందన్నారు. సర్వే పేరిట 76 ప్రశ్నలతో కూడిన వివరాలను అడుగుతున్నారని ఆదాయం ఎక్కువగా ఉంటే తెల్ల రేషన్ కార్డు తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను తీసేసే విధంగా సర్వే ఉంటే మాత్రం సహించేది లేదని వ్యాఖ్యానించారు. హడావిడిగా సర్వే పూర్తి చేయాల్సిన అవసరం లేదని సమయం తీసుకొని సర్వే ని పూర్తి చేస్తే అందరికీ ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.అనంతరం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో భారీ చోరి

నల్గొండమండపేటనుంచి హైదరాబాద్ వస్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ జరిగింది. మహిళ బ్యాగ్ లో 15లక్షల విలువగల బంగారు ఆభరణాలను దొంగలు అఫహరించారు. బ్యాగ్ లో బంగారం కనిపించకపోవడంతో రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద బస్సును డ్రైవర్ నిలిపివేసాడు. బాధిత మహిళ పిర్యాదు తో బస్సును అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసు స్టేషన్ కు తరలించారు. ఉదయం 6 గంటల నుండి పోలీసు స్టేషన్ లో 40 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# కేటీఆర్ ధీమా ఏంటే

హైదరాబాద్, నవంబర్ 8, కేటీఆర్ టార్గెట్‌గా ప్రభుత్వం పావులు కదుపుతుందని కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే పండుగకు ముందే దీపావళి బాంబులు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి కామెంట్స్ చేశారని అంటున్నారు. అయితే ఫార్ములా ఈ రేసు నిధుల రిలీజ్‌పై కేటీఆర్ స్పందించిన తీరు ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. బయట జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చేందుకే కేటీఆర్ మాట్లాడారా..లేక అలర్ట్ అయ్యారా అన్నదానిపై డిస్కషన్ జరుగుతోంది. అధికార పార్టీని డైలమాలో పడేసే వ్యూహంలో భాగంగానే ప్రెస్‌మీట్ పెట్టినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అసలు విషయమేంటో చెప్పారా..లేక అరెస్ట్‌పై కంగారు పడి మీడియా ముందుకు వచ్చారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తప్పేం చేయలేదన్నట్లుగా చెప్తూనే..అరెస్ట్‌కు భయపడనంటూ కామెంట్స్ చేయడం మరింత చర్చనీయాంశం అవుతోంది. జైలుకు వెళ్లడానికి కూడా రెడీగా ఉన్నానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేటీఆర్ మాటల వెనక తప్పు చేయలేదనే ధీమా ఉందా లేక అరెస్ట్‌కు మానసికంగా సిద్ధమయ్యారా అన్నది ఆసక్తికరంగా మారింది.ఫార్ములా ఈ రేస్ నిధుల విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఇప్పుడు కేటీఆర్ డైరెక్టుగా ప్రెస్‌మీట్ పెట్టడంతో అసలు విషయమేంటన్న దానిపై చర్చ మొదలైంది. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఫార్ములా–ఈ కార్ రేసు నిర్వహించారు. ఆశించిన ఆదాయం రాకపోవడంతో ప్రమోటర్ తప్పుకున్నారు.దీంతో అప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ రిక్వెస్ట్ చేయడంతో 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన 2వ దఫా రేస్ నిర్వహణకు హెచ్ఎండియే రూ.55 కోట్లు ఈఇూకు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. అయితే ఆర్థికశాఖ అనుమతి లేకుండా నిధులు ఎలా ఇస్తారంటూ అధికార కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇదే విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై కేటీఆరే మీడియా ముందుకు వచ్చి అసలు విషయం ఏంటో చెప్పే ప్రయత్నం చేశారు.ఫార్ములా ఈ రేస్ కోసం స్పాన్సర్లు దొరకలేదంటే..ప్రమోటర్లు దొరికే వరకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున పెట్టుబడి పెట్టామంటున్నారు కేటీఆర్. హైదరాబాద్ బ్రాండ్ వాల్యూ పెంచడానికి ఫార్ములా ఈ రేసు కోసం అర్జెంట్‌గా రూ.55 కోట్లు కట్టాలంటే కట్టామని చెప్పుకొచ్చారు. ఇదంతా హెచ్ఎండియేకు తెలియకుండా జరిగిందనడం సరికాదంటున్న కేటీఆర్..నవంబర్ 14న హెచ్ఎండియే జీవో కూడా ఇచ్చినట్లు తెలిపారు.హెచ్ఎండియే ఇండిపెండెంట్ బోర్డు అని..హెచ్ఎండియే నిర్ణయాలు



తీసుకోవాలంటే క్యాబినెట్ ఆమోదం అవసరం లేదంటున్నారు కేటీఆర్. హెచ్ఎండియేకు ఛైర్మన్‌గా సీఎం, వైస్ ఛైర్మన్‌గా మున్సిపల్ మినిస్టర్, ఎండీగా మెట్రోపాలిటన్ కమిషనర్ ఉంటారని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎన్నికల ముందు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్ కావొద్దని ఫార్ములా ఈ రేస్‌కు ఫండ్స్ రిలీజ్ చేయిమని తానే చెప్పానని క్లారిటీ ఇచ్చేలా మాట్లాడారు కేటీఆర్.

యోగా చేసుకుంటా అంటూ కామెంట్

తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై రేవంత్‌రెడ్డి సర్కార్ విచారణ జరిపిస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల కేసుల విచారణ తుది దశకు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ విచారణ జరుగుతోంది. హైదరబాద్‌లో నిర్వహించిన ఫార్ములా రేసు విషయంలో ఓ విదేశీ సంస్థకు రూ.55 కోట్లు కేటాయించినట్లు ధ్రువీకరించారు. ఇందుకు మాజీ ఆర్థిక కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను విచారణ చేశారు. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకే నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీంతో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ విషయంలో ఈడీ కూడా రంగంలోకి దిగింది. అక్రమంగా నిధుల కేటాయింపుపై ఎఫ్ఐఆర్ నమోదుకు గవర్నర్‌కు లేఖ కూడా రాసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ అరెస్టు తప్పదన్న ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో కేటీఆర్ తొలిసారి స్పందించారు. బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో మాటా?లారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఫార్ములా ఈరేస్ తెచ్చి ఘనంగా నిర్వహించామన్నారు. కానీ, రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి షేమ్ తెచ్చాడని సెటైర్లు వేశారు. ఇలాంటి సీఎం ఒలింపిక్స్ నిర్వహించడం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ఒలింపిక్స్‌కు ఎంత ఖర?చవుతుందో తెలుసా అని ఎద్దేవా చేశారు.

హైదరాబాద్‌లో ఫార్ములా రేస్ నిర్వహించాలన్నది రెండు దశాబ్దాల కల అని తెలిపారు. 2003లో సీఎం రేవంత్‌రెడ్డి గురువు, అప్పటి ఉమ్మడి ఆంధ్రపదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఎఫ్1 రేసు నిర్వహించాలని ప్రయత్నించారని గుర్తు చేశారు. గురువు కలను విష్యుడు నెరవేర్చలేదు కానీ, తాము నెరవేర్చామని తెలిపారు. ఇక దేశంలో యూపీఎ ప్రభుత్వం కామన్‌వెల్త్ గేమ్స్ కోసం రూ.70,600 కోట్లు ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. ఇందులో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. తమిళనాడులో క ఊడా జరిగిన ఫార్ములా 4 అనే రేసు కోసం రూ.42 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఫార్ములా 1 ఈ రేసును రేసుగా మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ కార్లను ప్రమోట్ చేయాలనుకున్నామని తెలిపారు. ఇక ఈ రేసు కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.40 కోట్లు మాత్రమే అన్నారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ700 కోట్లు అని చెపాపరు. ఫార్ములా ఈ రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా రూ.2,500 కోట?ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు.ఇక ఈ రేస్ పోటీలకు స్పాన్సర్లు దొరకకపోవడంతో ప్రమోటర్ దొరికే వరకు తానే భరోసాగా ఉంటనని చెప్పానన్నారు. ఇందుకు ప్రభుత్వ తరఫున డబ్బు ఇద్దామని చెప్పినట్లు అంగీకరించారు. హెచ్ఎండీఏకు తెలియకుండా డబ్బులు ఇచ్చామని చేస్తున్నా ఆరోపణలను ఖండిచారు. డబ్బుల కేటాయింపు హెచ్ఎండీఏకు తెలుసన్నారు. ఈ రేస్‌ను ప్రభుత్వం తరఫున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు రూ.55 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇందులో అరవింద్‌కుమార్ తప్పు లేదనితెలిపారు. తానే బాధ్యత తీసుకుంటానని చెప్పారు.

పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జెస్ట్ చేసుకోవచ్చని తెలిపారు. దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అని తెలిపారు.ఈ కేసులో తనను జైలుకు పంపితే యోగా చేసుకుంటానని తెలిపారు. కేసు పెడితే పెట్టండి.. అరెస్టు చేస్తే చేసుకోండి నాకేం ఫికర్ పడదు. ఓరెండు, మూడునెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతానంటే నాకేం అభ్యంతరం లేదు. జైల్లో యోగా చేసుకుంటా.. బయటకు వచ్చాక పాదయాత్ర చేస్తా అని కేటీఆర్ తెలిపారు. ఏసీబీ నుంచి తనకు ఎలాంటి నోటీసు రాలేదని తెలిపారు.

ముఖ్యమైన మంత్రిగా అన్నీ తానై వ్యవహరించిన కేటీఆర్‌కు ఇప్పుడు అరెస్టు భయం పటుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రూ.55 కోట్లు ఎవరికి ఇచ్చారన్నది మాత్రం ప్రెస్‌మీట్‌లో చెప్పలేదు. హైదరాబాద్ బ్రాండ్ పెంచేందుకు వినియోగించామని చెప్పారు. మరి బ్రాండ్ ఎక్కడ పెరిగిందో కేటీఆర్‌కే తెలియాలి.

# కీలక నేతలంతా మౌనం.. ఎందుకో

హైదరాబాద్, నవంబర్ 8 తెలంగాణ బీజేపీ నేతలంతా మౌనరాగం ఎత్తుకున్నట్లు కనిపిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో అంతా కలిసికట్టుగా పోరాడగా, ప్రస్తుతం ఒక్కో నేత ఒక్కోలా స్పందిస్తున్నారు. అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతున్నదనే చర్చ జోరుగా సాగుతున్నది తెలంగాణలో బీజేపీ గతంలో కంటే బలంగా ఉంది. బీఆర్ఎస్ ఓటమి దరిమిలా ఇటు అసెంబ్లీ, ఇటు లోక్ సభ సీట్లను పెంచుకుంది. అయితే కీలక నేతలు మాత్రం కొంత సైలెంట్ గా ఉంటున్నారు. గతంలో కేసీఆర్ సర్కారుపై విశ్వరూపం చూపించిన నేతలు కూడా ఇప్పుడు మౌనంగా ఉంటున్నారు. ప్రస్తుత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో సహా నిజామాబాద్ ఎంపీ డీ అర్వింద్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రేవంత్ సర్కారు పై అసలు నోరు మెదపడం లేదు. తూతూ మంత్రంగా విమర్శలు గుప్పిస్తున్నా, అవి గతంలోలా మాత్రం లేవు. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ సర్కారు నడుస్తున్నదని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇటీవల జరుగుతున్న పలు ఘటనల నేపథ్యంలో అసలు కీలక నేతలంతా స్పందించడం లేదు. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాత్రమే తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఏ విషయంలో కూడా బీఆర్ఎస్ కు మైలేజీ రాకుండా వారు విపరీత ప్రయత్నాలు చేస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులకు చెక్ పెట్టేందుకు బండి సంజయ్ నేరుగా రంగంలోకి దిగుతున్నట్లు కనిపిస్తున్నది.కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రిగా ఉన్న బండి సంజయ్, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా రాష్ట్ర సర్కారుపై విమర్శలు చేయడం లేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇక రేవంత్ సర్కారు విషయంలో మూసీ సుందరీకరణ, హైడ్రా, నిరుద్యోగుల పోరాటం అంశంలో మాత్రం బీఆర్ఎస్ కు మైలేజీ దక్కకుండా బీజేపీ కీలక నేత బండి సంజయ్ ప్రయత్నం చేశారు. ఆయన నేరుగా బాధితుల వద్దకు వెళ్లి మాట్లాడారు. మూసీ సుందరీకరణ మంచిదంటూనే బాధితులకు న్యాయం చేశాకే చేపట్టాలని కోరారు. కిషన్ రెడ్డి, అర్వింద్ కూడా ఇదే రీతిలో మాట్లాడారు. కాంగ్రెస్ పై కంటే బీజేపీ పైనే ఎక్కువ విమర్శలు చేస్తున్నారు.ఇక పార్టీ ఎల్పీ నేతగా ఉన్న మహేశ్వర్ రెడ్డి మాత్రం రేవంత్ సర్కారు పై విరుచుకుపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటల మోస్తున్నారని, ఆయన పదవి కొద్ది రోజుల్లో ఊడడం ఖాయమని మరోసారి విమర్శించారు. ఇక రేవంత్ ను కలిసేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఇష్టం చూపడం లేదంటూ మరో బాంబు పేల్చారు. కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ ఏమైందంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటు ఒక అడుగు ముందుకేసి ఏకంగా రాహుల్ గాంధీ పై కూడా ఆయన విమర్శలు చేశారు. అసలు రాహుల్ కులం, మతం ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి మినహా మిగతా కీలక నేతలంతా అడపాదడపా మాత్రమే రాష్ట్ర సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే కాంగ్రెస్ తో బీజేపీ దోస్తీ చేస్తున్నదని బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్నది. బడే భాయ్, చోటే భాయ్ బంధం అంటూ ఎద్దేవా చేస్తున్నది. తెలంగాణలో రేవంత్ సర్కారుకు నరేంద్ర మోదీ సర్కారు ఆశీస్సులు ఉన్నాయంటూ చెబుతున్నది. ఏదేమైనా తెలంగాణలో ఎవరిస్థాయిలో వారు నాటకాన్ని రక్తికట్టిస్తున్నారు. అసలు ఎవరు ఎటువైపు ఉన్నారో అర్థం కాక జనాలు మాత్రం గొణుక్కుంటున్నారు. ఏదేమైన మిగతా రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారులను నడిపిస్తున్న బీజేపీ తెలంగాణలో డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# బీరులో బెకబెకలు...

నిజామాబాద్, నవంబర్ 8, బీర్లలో జంతువుల అవశేషాలు కనిపించడం సర్వసాధారణంగా మారింది. గతంలో కరీంనగర్ జిల్లాలో బీర్ సీసాలో బల్లి కనిపించింది. దానిపై మందుబాబులు తాము బీర్ కొనుగోలు చేసిన వైన్ షాప్ నిర్వాహకుడిని నిలదీశారు. అయితే అది తన తప్పు కాదని.. డిస్టిల్లరి నుంచి వచ్చిన బీర్లను మాత్రమే తమ విక్రయిస్తున్నామని.. మీకు ఏదైనా ఇబ్బంది అనిపిస్తే ఆ బీరు సీసా మీద ఉన్న కస్టమర్ కేర్ నెంబర్ కి ఫోన్ చేసి అడగవచ్చని సూచించారు. ఆ సమాధానంతో సంతృప్తి చెందని మందుబాబులు ఆ వైన్ షాప్ ఎదుట గొడవకి దిగారు. దీంతో ఎక్సైజ్ అధికారులు కల్పించుకొని గొడవను సద్దుమణిగించారు. చివరికి ఆ వైన్ షాప్ నిర్వాహకుడుతో ఆ మందు బాబులకు కొన్ని బీర్లు ఇప్పించారు. ఆ సంఘటన మర్చిపోకముందే నిజామాబాద్ జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. ఓ మందు బాబు కొనుగోలు చేసిన బీర్లు చనిపోయిన కప్ప ప్రత్యక్షమైంది. దీంతో అతడు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వైన్ షాప్ నిర్వాహకులను నిలదీశాడు. అయితే వారి దగ్గర నుంచి సంతృప్తికరమైన సమాధానం లభించకపోవడంతో ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది.బీర్ లలో చనిపోయిన జంతువుల అవశేషాలు కనిపించడం ఇటీవల పెరిగిపోయింది.. బీర్లలో బొద్దింకలు, బల్లులు, కప్పలు కనిపించడం సర్వసాధారణంగా మారిపోయింది.. ఎంతో ఉత్సాహంతో బీర్లు కొనుగోలు చేసి.. తాగుదామని భావించిన మందు బాబులకు.. ఆ జంతువుల అవశేషాలు కనిపించడం మింగుడు పడటం లేదు." ఎప్పటినుంచో మద్యం తాగి అలవాటు ఉంది. దానిని ఇప్పుడు మానుకోలేకపోతున్నాం. పొద్దంతా కాయాకష్టం చేసి.. ఆ నొప్పులను మర్చిపోవడానికి మద్యం తాగుతున్నాం. మా సంపాదన మొత్తంలో సింహభాగం తాగుడికే ఖర్చు చేస్తున్నాం. మా ఇంటిని గుల్ల చేసుకుంటున్నాం. ఒంటికి నష్టం చేకూర్చుకుంటున్నాం. ప్రభుత్వానికి దండిగా ఆదాయం ఇస్తున్నాం. అయినప్పటికీ మా మీద కనికరం లేదు. పైగా మాపై ఈ సమాజం తాగుబోతులు అని ముద్ర వేసింది. చివరికి మా రక్త మాంసాల మీద వ్యాపారం చేసే మద్యం కంపెనీలు కూడా మమ్మల్ని చులకనగా చూస్తున్నాయి. మాకు అందించే మద్యాన్ని కూడా ఇలా తయారు చేస్తున్నాయని" మందుబాబులు వాపోతున్నారు.. అయితే దీనిపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు చెప్పడంతో..ఆ బీర్ కొనుగోలు చేసిన వ్యక్తి శాంతించాడు. మొత్తానికైతే ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది. కాగా, ఈ విషయంపై మందుబాబులు సామాజిక మాధ్యమాలలో స్పందిస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఆ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బీరు సీసాలో కప్ప..!

నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలంలో ఓ వ్యక్తి బీరు కొనుగోలు చేయగా అందులో కప్ప ప్రత్యక్ష్యమైంది.

దీంతో ఆ మందుబాబు ఖంగుతిన్నాడు.

అనంతరం అధికారులకు ఫిర్యాదు చేశారు.

కాగా దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

# పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు

## రూ.100 కు 15 రూపాయిలు చేరిన వడ్డీ

నిజామాబాద్, నవంబర్ 8, వడ్డీ జలగల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ వ్యాపారులు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేద లతోపాటు సామాన్యులు, చిరుద్యోగులు అల్లాడిపోతున్నారు. వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు. వ్యాపారుల వద్ద చేసిన అప్పులు సకాలంలో చెల్లించకున్నా, ప్రతినెలా చెల్లించాల్సిన వడ్డీ సమాయానికి చెల్లించకపోయినా అప్పు తీసుకున్న వారికే కాదు.. వారి కుటుంబ సభ్యులకు కూడా చుక్కలు చూపిస్తున్నారు.అప్పులు తీర్చకుండా ఇంట్లోని ఆడవాళ్ల బట్టలు విప్పదీసి నడిరోడ్డు మీద నిలబెడదామని పరుషంగా హెచ్చరిస్తున్నారు. కిడ్నాప్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలంటే ఎత్తుకెళ్లి పోతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అప్పులు తీసుకున్నాక వారికి సకాలంలో అప్పు తీర్చే అవకాశం లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక నానా తంటాలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపులకు తట్టుకోలేక, అప్పులు తీర్చే మార్గం లేక అవస్థలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి బయట పడే మార్గం లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారుమరి కొందరు వైట్ కాలర్ ప్రొఫెషన్ గా పన్నులు కడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు వారి బ్లాక్ మనీని కొందరు వ్యక్తులు ద్వారా వడ్డీ వ్యాపారంలో పెడుతున్నారు. వారి ద్వారా అవసరం ఉన్న వ్యాపారులు, సాధారణ వ్యక్తులకు అధిక వడ్డీలకు రుణాలిస్తున్నారు. అప్పుగా తీసుకున్న డబ్బులను వ్యాపారంలో పెట్టి సక్సెస్ అయితే అప్పు చేసిన డబ్బులతో బాగా సంపాదించి చేసిన అప్పులు తీర్చే స్తున్నారు. కానీ, విధి ఎదురు తిరిగి వ్యాపారాల్లో నష్టపోతే అప్పులు తీర్చే మార్గం లేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు తట్టుకోలేక, సమాజంలో తమకున్న పరువు బజారుపాలవుతుందనే ఆవేదనతో అర్ధంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారుపట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారులు రెచ్చి పోతున్నారు. ఫైనాన్స్ వ్యాపారులు నూటికి రూ. 5 నుంచి రూ. 15 ల వరకు వడ్డీతో అప్పులు ఇస్తున్నారు. మరి కొందరు బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ. 20 ల వరకు వడ్డీ ఒప్పందంతో అప్పులిస్తున్నారు. అవసరానికి మరో మాట మాట్లాడకుండా అప్పులు తీసుకుంటున్నారు. ఇబ్బందుల్లో పడుతున్నారు. సాధారణంగా గ్రామాల్లో నూటికి రూ. 2 ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చే వారు. కానీ, ఎప్పుడైతే రిజిష్టర్ ఫైనాన్స్ లు వడ్డీ వ్యాపారం లోకి వచ్చాయో అప్పటి నుంచి వడ్డీ వ్యాపారులకు ఇది ఓ వరంగా మారింది. ఈ మధ్యకాలంలో మనుషుల ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సైతం వడ్డీకి డబ్బులు బాకీ ఇచ్చేందుకు చాలామంది వెనకాడుతున్నారు. అవసరానికి అప్పులు చేసి సమయానికి అప్పు తీర్చే మార్గం లేక ఎగ్గొట్టే వారూ లేకపోలేదు.వడ్డీ వ్యాపారుల బాధితుల్లో హైదరాబాద్ కు చెందిన టాలీవుడ్ కు చెందిన ఒక నిర్మాత కూడా ఉన్నారు. వ్యాపారుల వేధింపులు భరించలేక ఆ నిర్మాత ఓ న్యూస్ ఛానల్ సీఈఓ తో కలిసి నిజామాబాద్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ, పోలీసులు ఈ విషయంలో బాధిత నిర్మాతకు న్యాయం చేయకపోగా, మధ్యే మార్గం తో వారితోనే ఒప్పందం చేసుకుని గడువు తీసుకుని అప్పు చెల్లించాల్సిందిగా సూచించారు. వడ్డీ వ్యాపారులను పోలీసులు సైతం ఏమీ చేయలేరనే వాస్తవం తెలిసి సదరు నిర్మాత ఆస్తులమ్మి అప్పులు తీర్చాడు.

ముగ్గురు ఆత్మహత్య...

వడ్డీ వ్యాపారుల వేధింపుల కారణంగానే జక్రాన్ పల్లి మండలం అర్గుల్ కుంట రాజేష్ అలియాస్ ఇటుక బట్టి రాజేష్ (42) అనే యువరైతు అప్పులోళ్ళ వేధింపులు తట్టుకోలేక చెట్టుకురేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు ఆయన తీసుకున్న సెల్ఫీ వీడియో వ్యవస్థలోని లోపాలను కళ్లకు కట్టింది.కామారెడ్డిలో కూడా ఓ కుటుంబం వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైంది. తాజాగా ఓ కుటుంబం బాసర గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అదృష్టవశాత్తు ఆ కుటుంబంలోని ఓ మహిళను స్థానికులు రక్షించినా, మిగతా సభ్యులు నీళ్లలో గల్లంతై మృతి చెందారు. చేసిన అప్పు తీర్చకపోతే ఆడవాళ్ల ఒంటి మీద బట్టలిప్పేస్తామని వడ్డీ వ్యాపారులు హెచ్చరించి, భయపెట్టడంతో ఆత్మాభిమానం దెబ్బ తిన్న ఆ కుటుంబం బతకడం చావడమే మేలనుకుంది. అందుకే ఆత్మహత్యే శరణ్యమని భావించి గోదావరి లో దూకేసింది. నిజామాబాద్ కు చెందిన ఓ పెట్రోల్ బంక్ వ్యాపారి కూడా కుటుంబంతో సహా విజయవాడలోని ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దారుణాలున్నాయి. వీరంతా వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైన వారే.

# దొంగను పట్టుకున్న స్థానికులు

మేడిపల్లి మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధి క్రాంతి కాలనీ లో ఇండ్లలో దొంగతనానికి యాత్నిస్తుండగా ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. దొంగని పట్టుకొని, పోలీసులకు సమాచారం ఇచ్చి, చెట్టుకు కట్టేసారు. గత కొంత కాలంగా చెంగిచర్లలో దొంగల హడావుడి ఎక్కువైంది, ఓ వైపు పెట్రోల్ దొంగతనాలు సీసీటీవీ లో రికార్డు అవుతున్నాయి, చెంగిచెర్ల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పెంచి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# సీఎం బర్త్ డే.. 50 అడుగుల భారీ రంగోలి చిత్రం

మెదక్ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 50 అడుగుల భారీ రంగోలి చిత్రపటం ఏర్పాటు చేశారు. ఈ చిత్రంపై "హ్యాపీ బర్త్ డే రేవంత్ అన్న" అని రాశారు. ప్రఖ్యాత రంగోలి చిత్రకారుడు పురుషోత్తం చేతుల్లో ఈ చిత్రం రూపుదిద్దుకుంది. ఈ రంగోలి చిత్రం ఏర్పాటు చేయడానికి 20 గంటలకు పైగా కళాకారులు శ్రమించారు. ఇక్కడ ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావు కేక్ కట్ చేయనున్నారు.

# అర్ధరాత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మానవత రాయ్

హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నవంబర్ 8 న అర్ధరాత్రి నుంచి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవత రాయ్ ఆధ్వర్యంలో ఓయూ నుండి పలువురు విద్యార్థి నిరుద్యోగులు బయలుదేరి తార్నాక మెట్టుగూడ గాంధీ హాస్పిటల్ వద్ద చలిలో దుప్పట్లు లేకుండా నిద్రిస్తున్న200 మంది అభాగ్యులకు గురువారం అర్ధరాత్రి రగ్గులు పంపిణీ చేశారు.

## మేడపైన గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన పల్లెబోయిన కుమార్ (60) సులభంగా డబ్బు సంపాదించడం కోసం తన ఇంటి మేడపై గంజాయి మొక్కలు పెంచాడు. పల్లెబోయిన కుమార్ రైల్వే స్టేషన్లో గంజాయితో ఉండగా, పక్క సమాచారంతో యాంటీ డ్రగ్స్ టీం తనిఖీలు చేసి పట్టుకొని, మేడ మీద పెంచుతున్న మొక్కలని స్వాధీనం చేసుకున్నారు.

# సినిమా





## ఛాలెంజింగ్‌గా అనిపించింది



'నేను సంగీతం అందించిన 'అమరన్, లక్కీ భాస్కర్' సినిమాలు ఈ దీపావళికి విడుదలై, మంచి విజయాన్ని అందుకోవడం సంతోషంగా ఉంది. 'మట్కా' కూడా పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని పూర్తి నమ్మకం ఉంది' అని సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్‌కుమార్ అన్నారు. వరుణ్ తేజ్, కరుణ కుమార్ కలయికలో వహిస్తున్న చిత్రం 'మట్కా'. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లు. ఈ సినిమా ఈనెల 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, 'డైరెక్టర్ కరుణ కుమార్‌కి అద్భుతమైన స్క్రిప్ట్ నాలెడ్జ్ ఉంది. ఆయనకి ఉన్న డార్క్ ఫిలిం మేకింగ్ స్టయిల్ బ్రిలియంట్. ఇది పీరియాడికల్ స్టోరీ. మ్యూజిక్ కూడా ఆ బ్యాక్‌డ్రాప్‌లోనే ఉండాలి. ఆడియన్స్‌ని ఆ టైమ్స్‌లోకి తీసుకెళ్లాలి. ఈ విషయంలో మాకు చాలా రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి. మోడరన్ సింథ్స్ వాడడం కుదరదు. పీరియాడిక్ టోన్‌ని క్రియేట్ చేయడానికి ఆ తరహా మ్యూజిక్‌ని సృష్టించాలి. అది నాకు బిగ్ ఛాలెంజ్ అనిపించింది. ఇదొక గ్యాంగ్‌స్టర్ ఫిలిం. వైలెన్స్, యాక్షన్, హై ఎమోషన్ ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే 'గాడ్ ఫాదర్' తరహా సినిమా. 'మట్కా' సినిమా చూశాను. అద్భుతమైన డైరెక్షన్, స్టోరీ, పెర్ఫార్మెన్స్‌లు ప్రేక్షకుల్ని కట్టిపడేస్తాయి. వరుణ్ తేజ్ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో కెరీర్ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఈ ఏడాది వందో సినిమా చేస్తున్నాను. అయినప్పటికీ నేనొక స్టూడెంట్‌గానే ఫీలవుతున్నాను. మ్యూజిక్ అనేది ఒక సముద్రం లాంటిది. ఎప్పుడు నేర్చుకుంటూనే ఉండాలి. ప్రతి సినిమా మనకి ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్పుతుంది. నా 100 సినిమాల జర్నీ చాలా గ్రేట్ జర్నీ. సుధా కొంగరతో నా వందో సినిమా చేస్తున్నాను' అని అన్నారు.

## చిన్న టీజర్..గేమ్ మొత్తం మార్చేస్తుంది !



ఏళ్ళ నిరీక్షణకు శుభం కార్డు వేస్తూ జనవరి 10 విడుదల కాబోతున్న గేమ్ ఛేంజర్ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతగా తపించిపోతున్నారో తెలిసిందే. ఆర్ఆర్ఆర్ తో ప్యాన్ ఇండియా ఇమేజ్ వచ్చాక రామ్ చరణ్ క్యామియో చేసిన ఆచార్య దారుణంగా పోయింది.అయినా సరే అతిథి పాత్ర కాబట్టి అభిమానులు దాన్ని పరిగణనలోకి తీసుకోరు కనక ఇప్పుడు దర్శకుడు శంకర్ మీదే భారం మొత్తం వేసి ఎదురు చూస్తున్నారు. ఎల్లుండి లక్నోలో జరిగే గ్రాండ్ ఈవెంట్ కు టాలీవుడ్ మీడియా కూడా హాజరు కానుండగా చరణ్, శంకర్, ఎస్జె సూర్య, శ్రీకాంత్ తో పాటు ప్రధాన క్యాస్ట్ అండ్ క్రూ పాల్గొనబోతోంది.డేట్ ఇష్యూ వల్ల కియారా అద్వానీ రాకపోవచ్చని టాక్. ఇక టీజర్ కు సంబంధించిన కొన్ని ముఖ్యమైన లీక్స్ ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉన్నాయి. 91 సెకండ్ల పాటు నడిచే వీడియోలో ముందు క్రూరంగా నవ్వే ఎస్జె సూర్య ఇంట్రోతో మొదలై రామ్ చరణ్ ఎలివేషన్ షాట్లు, ట్రైన్ ఎపిసోడ్ విజువల్స్, అప్పన్న గెటప్ తాలూకు చిన్న అవుట్ లుక్ ఇలా సీన్లతోనే నడిపించి చివర్లో చరణ్ నోటివెంట అన్ ప్రిడిక్టబుల్ అనే మాటతో ముగిస్తారని తెలిసింది. ఒక్క చిన్న డైలాగు తప్ప వీడియో మొత్తం మాటలు ఉండవట. కానీ పదే పదే చూసేలా ఎడిటింగ్ చేయించిన తీరు అంచనాలు పెంచేలా ఉందని చూసినవాళ్లు చెబుతున్న మాట. ఇప్పుడీ చిన్న టీజరే గేమ్ మొత్తాన్ని మార్చబోతోందని సమాచారం. నిర్మాత దిల్ రాజు ఇంకా బిజినెస్ డీల్స్ పూర్తి స్థాయిలో క్లోజ్ చేయలేదు. థర్డ్ పార్ట్ ఇస్తున్న రేట్లు టీజర్ వచ్చాక పెరుగుతాయని ఆశిస్తున్నారు. ఈ కారణంగానే డిస్ట్రిబ్యూటర్లు సైతం ఈ వేడుక పట్ల ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. ఇండియన్ 2 తాలూకు ప్రభావం ఉంటుందని తొలుత భావించినప్పటికీ శంకర్ బ్రాండ్ కన్నా ఇది రామ్ చరణ్ మూవీగా ఎక్కువ పబ్లిసిటీ చేసుకోవడంతో క్రమంగా హైప్ ఎక్కడికో వెళ్లేలా ఉంది. సంక్రాంతి బరిలో ఉన్న సినిమాల్లో ఫుల్ లెన్త్ టీజర్ వదలుతున్న మొదటి సినిమా గేమ్ ఛేంజరే.

## బాహుబలికి స్ఫూర్తి సూర్యనే



ఎంత ఎదిగినా ఒదిగి ఉండటమనేది అన్ని రంగాల్లోనూ ఉండదు. ముఖ్యంగా సినీ పరిశ్రమలో ఈ లక్షణం అలవర్చుకున్న వాళ్లే గొప్ప స్థాయికి చేరుకుంటారు. దానికి అత్యుత్తమ ఉదాహరణ రాజమౌళి. హైదరాబాద్ లో జరిగిన కంగువ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా హాజరైన జక్కన్న సూర్య అభిమానులతో పాటు సగటు మూవీ లవర్స్ హృదయాలను కొల్లగొట్టేశారు.ప్యాన్ ఇండియా సినిమాలు తీయడంలో తనకు సూర్యనే స్ఫూర్తని, గజిని టైంలో తెలుగు రాష్ట్రానికి వచ్చి తన చిత్రాన్నిఆడియన్స్ కి చేరువ చేసేందుకు అతను పడిన తాపత్రయం ఎంతగానో ఆకట్టుకుందని, అందరికి చెప్పేవాడినని గుర్తు చేసుకున్నారు. బాహుబలికి ఇన్స్ పిరేషన్ సూర్య అని చెప్పేసరికి అప్పటిదాకా ఆనందంగా ఇదంతా వింటున్న కంగువ కుర్చీ నుంచి లేచి స్టేజిపైకి వెళ్ళిపోయి రాజమౌళికి హగ్ ఇచ్చాడు. ఇప్పుడీ వీడియో చూసిన ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి కోలీవుడ్ మూవీగా కంగువ నిలుస్తుందనే అంచనాలు బలంగా ఉన్న నేపథ్యంలో జక్కన్న ఇచ్చిన బూస్ట్ ఖచ్చితంగా పని చేయనుంది. రాజమౌళి ఇంత ఓపెన్ గా తనకు స్ఫూర్తినిచ్చిన హీరో గురించి చెప్పడం అరుదు. దానికి కంగువ వేదిక కావడం ఫ్యాన్స్ కి మరింత దగ్గర చేసింది. ఆ వీడియోనే తెగ షేర్ చేసుకుంటున్నారు. ఇంతే కాదు గతంలో సూర్య ఒక ఇంటర్వ్యూలో తనతో సినిమా చేయడం మిస్సయ్యానని అన్నాడని, నిజానికి అది చేజార్చుకుంది తానని రాజమౌళి చెప్పడం మరో విశేషం. మొత్తానికి సూర్య పట్ల తనకున్న అభిమానాన్ని, గజిని పట్ల ఇష్టాన్ని రాజమౌళి ఈ రూపంలో వ్యక్తపరిచాడు. నవంబర్ 14 విడుదల కాబోతున్న కంగువ ప్రపంచవ్యాప్తంగా పదకొండు వేలకు పైగా స్క్రీన్లలో షోలు వేసుకోబోతోంది. నెంబర్ ఇంకా పెరిగినా ఆశ్చర్యం లేదు. గతంలో మీడియాతో హైదరాబాద్ లో ఒక ప్రెస్ మీట్ నిర్వహించినా అందరికి మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో తాజాగా మరో ఈవెంట్ చేయడం కంగువకు పెద్ద ప్లస్ కానుంది.

## ప్రభాస్ ఎలా మేనేజ్ చేస్తాడసలు?



ప్రభాస్ ప్రస్తుతం ఇండియాలోనే బిగ్గెస్ట్ స్టార్ మాత్రమే కాదు.. బిజీయెస్ట్ స్టార్ కూడా. అతను చేసే ప్రతి చిత్రం భారీ స్థాయిదే. అయినా మల్టిపుల్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంటున్నాడు ప్రభాస్.ఏడు నెలల వ్యవధిలో సలార్, కల్కి లాంటి భారీ చిత్రాలను అతను రిలీజ్ చేశాడు. ఇంకో ఐదు నెలల్లో 'రాజా సాబ్' ప్రేక్షకులను పలకరించబోతోంది.ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్'తో పాటుగా హను రాఘవపూడి చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. ప్రభాస్ స్థాయి హీరో ఒకేసారి రెండు చిత్రాల షూటింగ్‌లో పాల్గొనడమే విశేషం. కానీ ఇప్పుడు తన జాబితాలోకి మరో సినిమా చేరబోతోంది. అదే.. స్పిరిట్. ప్రభాస్ ఏడాది కిందటే కమిటైన మూవీ ఇది. అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దీనికి దర్శకుడు. ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అభిమానులు వెర్రెత్తిపోయారు. ఐతే ఈ చిత్రం సెట్స్ మీదికి వెళ్లడానికి చాలా సమయం పడుతుందని అంతా అనుకున్నారు.కానీ ఈ మూవీ డిసెంబరులోనే షూటింగ్‌లోకి వెళ్లబోతోందన్న సమాచారం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 'స్పిరిట్' నిర్మాత భూషణ్ కుమార్ స్వయంగా షూటింగ్ అప్‌డేట్ ఇచ్చాడు. డిసెంబరు చివర్లో చిత్రీకరణ మొదలుపెడతామని చెప్పాడు. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోందని వెల్లడించాడు. సందీప్ రెడ్డి వంగ స్క్రిప్టు, షూటింగ్ విషయంలో హడావుడి పడే రకం కాదు. అతను షూట్‌కు ఇంకా చాలా టైం తీసుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ అతను అనుకున్న దాని కంటే ముందే షూట్‌కు వెళ్లిపోనున్నాడు. ఐతే ఓవైపు రాజా సాబ్, ఇంకోవైపు ఫౌజీ (వర్కింగ్ టైటిల్) చిత్రీకరణలో బిజీగా ఉన్న ప్రభాస్‌కు ఇప్పుడే 'స్పిరిట్' చిత్రీకరణలో పాల్గొనేంత ఖాళీ ఎక్కడ ఉంది అన్నది సందేహం. మూడు చిత్రాలకు ప్రభాస్ వేర్వేరు లుక్స్ కూడా మెయింటైన్ చేయాల్సి ఉంది.

## మరో రిస్కుకి సిద్ధపడుతున్న వరుణ్ తేజ్



వరస వైఫల్యాల తర్వాత వరుణ్ తేజ్ ఈ నెల 14న మట్కాతో ప్రేక్షకులను పలరించబోతున్నాడు. కంగువ లాంటి తీవ్రమైన పోటీ ఉన్నా సరే ఖచ్చితంగా మెప్పిస్తామనే నమ్మకంతో నిర్మాతలు సవాల్ కి సై అన్నారు.కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో వరుణ్ నాలుగు విభిన్న వయసులలో ఒక డాన్ గా ఎలా ఎదిగాడనే క్రమాన్ని చూపించబోతున్నారు. ట్రైలర్ కు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. లక్కీ భాస్కర్ తో లక్కీ హీరోయిన్ గా మారిన మీనాక్షి చౌదరితో పాటు అదే సినిమాకు సంగీతం సమకూర్చిన జివి ప్రకాష్ కుమార్ మట్కాకు పని చేయడం పాజిటివ్ సెంటిమెంట్ గా ఫ్యాన్స్ భావిస్తున్నారు. దీని సంగతి ఒకే కానీ వరుణ్ తేజ్ మట్కా తర్వాత ఎవరితో చేస్తాడనే దానికి సమాధానం దాదాపు దొరికినట్టే. దర్శకుడు మేర్లపాక గాంధీ చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు టాక్. ఈ కాంబో ఉంటుందని గతంలో లీక్ వచ్చింది కానీ ఫైనల్ వెర్షన్ సంతృప్తికరంగా రావడంతో ప్రాజెక్టు లాక్ చేసుకున్నారని తాజా వార్త. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో హారర్, కామెడీ రెండు మిక్స్ చేసిన వెరైటీ సబ్జెక్టుని సిద్ధం చేశారట. కెరీర్ లో తొలి రెండు సినిమాలు వేంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా తర్వాత మేర్లపాక గాంధీకి సక్సెస్ లేదు. కృష్ణార్జున యుద్ధం, మాస్ట్రో, లైక్ షేర్ సబ్స్క్రైబ్ నిరాశపరిచాయి. ఏక్ మినీ కథ ఓటిటిలో హిట్టయ్యింది. అయినా సరే గాంధీకి వరుణ్ తేజ్ ఆఫర్ ఇచ్చాడంటే స్టోరీ ఏదో బాగా వచ్చినట్టు ఉంది. మట్కా నుంచి బౌన్స్ బ్యాక్ అవుతానని మెగా ప్రిన్స్ బలంగా నమ్ముతున్నాడు. ముఖ్యంగా గద్దలకొండ గణేష్ తో దగ్గరైన మాస్ తర్వాత తాను చేసిన ప్రయోగాల వల్ల దూరమయ్యారని భావించి మట్కాని ఒప్పుకున్నాడు.


## కేరళ అభిమానుల ఊర మాస్ ప్లానింగ్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కి కేరళలో భారీ ఫాలోయింగ్ ఉందనేది అందరికి తెలుసు కానీ పుష్ప 2 ది రూల్ కోసం ఓ పది అడుగులు ముందుకు వేసేలా ఉన్నారు. వాళ్ళ ప్లానింగ్ ఆ స్థాయిలో ఉంది మరి. మల్లువుడ్ లో టాప్ మోస్ట్ సీనియర్స్ మమ్ముట్టి, మోహన్ లాల్ ని మించిన గ్రాండ్ రిలీజ్ దక్కేందుకు డిస్ట్రిబ్యూటర్ చేస్తున్న ఏర్పాట్లు షాకిచ్చేలా ఉన్నాయి. విడుదలకు ఇంకా నెల రోజుల సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే కేరళలో 55 ఫ్యాన్ షోలకు సెట్టింగ్ జరిగిపోయింది. వీటికి టికెట్ల అమ్మకాలు మొదలుపెట్టేశారు. తెల్లవారుఝామున 4 నుంచి 7 మధ్యలో వరసగా స్క్రీనింగ్ కాబోతున్నాయి. ఇక్కడితో అయిపోలేదు.కేవలం లేడీ ఫ్యాన్స్ కోసం కొన్ని ప్రీమియర్లు వేస్తున్నారు. అంటే ఒక్క మగపురుగు కనిపించకుండా కేవలం గర్ల్స్ మాత్రమే ఎంజాయ్ చేసే షోలన్న మాట. కొట్టరక్కారలో ఉన్న మినర్వా ఎంపైర్ థియేటర్లో ఉదయం 7 గంటలకు గర్ల్స్ ఫాన్స్ షో పేరిట ప్రత్యేకంగా ఒక ఆటను ప్రదర్శించబోతున్నారు. అంటే లేడీస్ కు మాత్రమే ఎంట్రీ ఉంటుందని. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ ని బట్టి మరికొన్ని ప్లానింగ్ చేస్తున్నారు. పుష్ప 1 క్లోజింగ్ షేర్ ని మొదటి రోజే దాటేస్తామనే ధీమా అక్కడి బయ్యర్లలో కనిపిస్తోంది. ఈ రేంజులో షోలు వేస్తే ఆల్ టైం రికార్డు నెంబర్లు దక్కినా ఆశ్చర్యపోనక్కర్లేదు. రోజులు దగ్గరపడే కొద్దీ పుష్ప 2 ఫీవర్ పీక్స్ కు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. బయట రాష్ట్రాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక ఏపీ తెలంగాణలో ఊహించుకుంటేనే మూవీ లవర్స్ టెన్షన్ పడుతున్నారు. టికెట్ రేట్లు, బ్లాక్ టికెట్లు, ఫ్యాన్స్ షోల దందాలు ఒకటా రెండా కల్కి 2898 ఏడి, దేవరలకు ఏ మాత్రం తీసిపోకుండా అల్లు అర్జున్ అరాచకం చేయడం పక్కా అంటున్నారు అభిమానులు.



# క్రీడలు



## కెప్టెన్‌తో వాగ్వాదం చేయడంతో వేటు..



మైదానంలోనే కెప్టెన్‌తో వాగ్వాదానికి దిగి విమర్శలు ఎదుర్కొంటున్న విండీస్ పేసర్ అల్జారీ జోసెప్(%ూశ్రీఓఋతీతీఱ జీశీంవజూష్ర%)కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. రెండు మ్యాచుల్లో ఆడకుండా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో కెప్టెన్ షై హోప్‌తో ఫీల్డింగ్ సెటప్ విషయంలో అల్జారీ గొడవకు దిగాడు. తన ఓవర్ ముగిసిన వెంటనే డగౌట్‌కు వెళ్లిపోయాడు. దీంతో కాసేపు వెస్టిండీస్ 10 మందితోనే ఆడాల్సిన పరిస్థితి ఎదురైంది. అనంతరం మైదానంలోకి వచ్చిన అల్జారీ మళ్లీ బౌలింగ్ చేశాడు. ఆ సమయంలో ఫీల్డింగ్ తప్పిదాలకు పాల్పడ్డాడు. పది ఓవర్లు వేసిన జోసెఫ్ 45 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. కానీ, దీనిపై మ్యాచ్ అనంతరం ప్రధాన కోచ్ డారెన్ సామీ అసహనం వ్యక్తంచేశాడు. ఇలాంటివాటిని ప్రోత్సహించనని గట్టిగా బదులిచ్చాడు. జోసెఫ్ కూడా తన ప్రవర్తనపై క్షమాపణలు తెలిపాడు. అయినా సరే, మైదానంలో జరిగిన దానిపై క్రికెట్ బోర్డు తీవ్రంగా స్పందించింది. "అల్జారీ జోసెఫ్ ప్రవర్తన నిబంధనలకు విరుద్ధం. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించకపోతే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవు. ముమ్ముందు ఎవరూ ఇలాంటి తప్పిదాలకు పాల్పడకుండా ఉండాలనే ఉద్దేశంతో జోసెఫ్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. తదుపరి రెండు మ్యాచుల్లో ఆడకుండా బ్యాన్ విధిస్తున్నాం" అని విండీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. డారెన్ సామీ మాట్లాడుతూ.. "బౌలర్ ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. మైదానంలో మనమంతా స్నేహితులుగా పోరాడాలి. నా హయాంలో ఇలాంటి సంప్రదాయాలను అస్సలు అనుమతించను. దీని గురించి జట్టు సమావేశాల్లోనూ చర్చిస్తాం" అని తెలిపాడు.

## దక్షిణాఫ్రికాతో తొలి టీ20..
## ఆ ఇద్దరి అరంగేట్రం ఖాయమే!

దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య టీ20 పోరుకు వేళయింది. ఇరు జట్ల మధ్య నేటి నుంచి నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు తెరలేవనుంది. దర్బన్ వేదికగా శుక్రవారం రాత్రి 8.30 గంటలకు తొలి మ్యాచ్ ఆరంభం కానుంది.ఇటీవల బంగ్లాదేశ్‌పై క్లీన్‌స్వీప్ విజయంతో భారత్ మంచి జోరుమీదుంటే.. సొంతగడ్డపై సత్తాచాటేందుకు సఫారీ టీమ్ సై అంటోంది. ఇప్పటికే కుర్రాళ్లతో కూడిన టీమిండియా.. ఈ సిరీస్‌లో ఇద్దరికి అరంగేట్ర అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాటలు ఇందుకు మరింత బలం చేకూర్చాయి. దక్షిణాఫ్రికాలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ చెఫ్ అవతారం ఎత్తాడు. అయితే సూర్య ఓ వంటకం గురించి చెప్పాడు కానీ.. అది తినేది మాత్రం కాదు. మైదానంలోకి దిగేందుకు సిద్ధమయ్యే భారత జట్టు గురించి. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. 'హాయ్ ఫ్రెండ్స్ నేను మీకోసం రెండు అద్భుతమైన రెసిపీలను తీసుకొచ్చా. అవి మైదానంలో బరిలోకి దిగేందుకు మాత్రమే. ఒకరు అద్భుతమైన బౌలర్. మరొకరు సూపర్ బ్యాటర్. ఫాస్ట్ బౌలర్ అంటే బలంగా ఉండాలి, తెలివిగా వ్యవహరించాలి. ఆ రెండు గుణాలు మనోడిలో ఉన్నాయి. అతడే వైశాఖ్ విజయ్ కుమార్' అని సూర్య చెప్పాడు. 'రెండో రెసిపీకి ఎంతో ధైర్యం ఉంది. ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. ఎప్పుడూ అతనిలో ఉత్సాహం కనిపిస్తుంది. ఫుట్‌వర్క్ మసాలా అయితే చాలా బాగుంటుంది. రుచికరమైన చట్నీ లాంటి ఏకాగ్రత, పసందైన పొడులు మాదిరిగా షాట్లు కొట్టే టైమింగ్ అతడి సొంతం. అతడే రమణ్‌దీప్ సింగ్. ఈ ఇద్దరు అద్భుతంగా ఆడుతారని నేను భావిస్తున్నా. వారికి ఆల్ ది బెస్ట్' అని సూర్యకుమార్ యాదవ్ వీడియోలో చెప్పుకొచ్చాడు. విజయ్ కుమార్, రమణ్‌దీప్ సింగ్‌లు తొలి మ్యాచ్‌లో ఆడతారో? లేదో చూడాలి.



## టీమిండియాకు కీలక సలహా ఇచ్చిన కపిల్ దేవ్



ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య భారత్ అవమానకర రీతిలో 0-3 తేడాతో ఓడిపోయిన విషయం తెలిసింది. వైట్‌వాష్‌కు గురవడంతో జట్టుపై తీవ్రమైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా భారత బ్యాటర్లు, స్పిన్నర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ బ్యాటర్లుగా జట్టులో కొనసాగుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపై కూడా అభిమానులు, మాజీలు, నిపుణులు మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ టీమిండియా క్రికెట్లు కీలకమైన సందేహాన్ని ఇచ్చాడు. ప్రాక్టీస్ చేయడం ఒక్కటే బ్యాటర్లు మెరుగుపడేందుకు ఉన్న ఏకైక మార్గమని అభిప్రాయపడ్డాడు. ఆటగాళ్లు తిరిగి బేసిక్స్‌కు వెళ్లాలని సలహా ఇచ్చాడు."బేసిక్స్‌కి తిరిగి వెళ్లండి. ప్రాక్టీస్ ప్రాక్టీస్ అండ్ ప్రాక్టీస్. రూమ్‌లో కూర్చోని మెరుగవుతామంటే అది జరిగే పనికాదు. మీరు కష్టకాలంలో ఉన్నారనుకుంటే ప్రాక్టీస్ ఎక్కువగా చేయండి. ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే అంత మంచిది" కపిల్ దేవ్ సూచించాడు. ఈ మేరకు 'క్రికెట్ నెక్ట్స్'తో మాట్లాడాడు. భారత జట్టులో మహ్మద్ షమీ లేకపోవడంతో ఒక టెస్ట్‌లో 20 వికెట్లు తీయడం టీమిండియాకు అతిపెద్ద సవాలు అని ఆస్ట్రేలియా మాజీ దిగ్గజం రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పాడు. 2018-19, 2020-21లో భారత్ సాధించిన చారిత్రాత్మక విజయాలకు ఆసీస్ జట్టు ముగింపు పలుకుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3 తేడాతో చారిత్రాత్మక రీతిలో ఓడిపోయిన భారత్‌ను ఓడించేందుకు ఆస్ట్రేలియాకు మంచి అవకాశం ఉందని పాంటింగ్ విశ్లేషించాడు. ఐసీసీ రివ్యూ షోలో రికీ పాంటింగ్ మాట్లాడాడు. భారత్‌ను ఓడించే అవకాశాలు మునపటి కంటే ఇప్పుడే అధికంగా ఉన్నాయన్నారు. గాయం కారణంగా షమీ గత నవంబర్ నుంచి దూరంగా ఉన్నాడని పాంటింగ్ గుర్తుచేశాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ కృష్ణ, అన్‌క్యాప్డ్ ప్లేయర్ హర్షిత్ రాణాలతో కూడిన భారత బౌలింగ్ దళంలో షమీ లేకపోవడం పెద్ద లోటును మిగిల్చిందని విశ్లేషించాడు. "షమీ లేకుండా భారత్ ఒక టెస్ట్ మ్యాచ్‌లో 20 వికెట్లు తీయడం అతిపెద్ద సవాలుగా నేను భావిస్తున్నాను. 5 టెస్టుల్లో ఎక్కడో ఒక్కటి మాత్రమే భారత్ గెలిచే అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియాను స్వదేశంలో ఓడించడం చాలా కష్టతరమైన విషయం" అని పాంటింగ్ పేర్కొన్నాడు.

## రిటైర్మెంట్‌పై మహ్మద్ నబీ కీలక నిర్ణయం!




అఫ్గానిస్థాన్ స్టార్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2025లో పాకిస్తాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేలకు వీడ్కోలు పలకనున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ నసీబ్ ఖాన్ క్రిక్‌బజ్‌కి ధృవీకరించారు. నబీ టీ20ల్లో మాత్రం కొనసాగనున్నాడు. 'మహ్మద్ నబీ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకాలనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అవి నిజమే. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతడు రిటైర్ అవుతాడు. ఇప్పటికే అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు దృష్టికి ఈ విషయాన్ని నబీ తీసుకొచ్చాడు. ఇదే విషయంను కొన్ని నెలల కిందటే నాకు చెప్పాడు. నబీ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. టీ20ల్లో మాత్రం నబీ కొనసాగుతాడని ఆశిస్తున్నాం' అని నసీబ్ ఖాన్ క్రిక్‌బజ్‌తో అన్నాడు. 2009లో అఫ్గానిస్థాన్ తరఫున క్రికెట్ అరంగేట్రం చేసిన మహ్మద్ నబీ.. 165 వన్డేల్లో 3549 పరుగులు, 171 వికెట్లు పడగొట్టాడు. వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్, పాకిస్తాన్‌లపై అఫ్గాన్ చారిత్రత్మక విజయాలు సాధించడంలో నబీది కీలక పాత్ర. యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇక పొట్టి ఫార్మాట్‌లో టీ20 ప్రపంచకప్ 2026 వరకు కొనసాగే అవకాశముంది.

## పాకిస్థాన్ ముందు తోక ముడిచిన ఆస్ట్రేలియా



అడిలైడ్ వన్డేలో పాక్ జట్టు ఆస్ట్రేలియాను ఏకపక్షంగా ఓడించింది. మెల్‌బోర్న్‌లో ఓటమిపాలైన పాకిస్థాన్ జట్టు.. అడిలైడ్‌లో ఆస్ట్రేలియాకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా భారీ విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. అడిలైడ్ వన్డేలో ఆస్ట్రేలియా జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్స్, బౌలర్లు తమ సత్తాను ప్రదర్శించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా కేవలం 35 ఓవర్లలో 163 ??పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన పాకిస్థాన్ జట్టు 26.3 ఓవర్లలో ఈ లక్ష్యాన్ని సాధించింది. అడిలైడ్ మైదానంలో 28 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాను ఓడించిన పాకిస్థాన్‌కు ఈ విజయం చాలా ప్రత్యేకం. 1996లో అడిలైడ్‌లో జరిగిన వన్డేలో పాకిస్థాన్ చివరిసారిగా ఆస్ట్రేలియాను ఓడించింది. సామ్ అయూబ్, హరీస్ రవూఫ్‌ల కారణంగా ఆస్ట్రేలియాకు ఎక్కువ నష్టం వాటిల్లింది. ముందుగా హారిస్ రవూఫ్ తన ఫాస్ట్ బంతులతో ఆస్ట్రేలియా మిడిల్ ఆర్డర్‌ను కూలగొట్టాడు. ఈ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుస్‌చాగ్నే, ఆరోన్ హార్డీ, గ్లెన్ మాక్స్‌వెల్, పాట్ కమిన్స్‌లను పెవిలియన్ కు చేర్చాడు. హారిస్ రౌఫ్ ఆస్ట్రేలియాపై తన అత్యుత్తమ వన్డే ప్రదర్శనను అందించాడు. అతను కేవలం 8 ఓవర్లు వేసి 29 పరుగులిచ్చి 5 వికెట్లను నేలకూల్చాడు. అంతేకాదు అడిలైడ్ మైదానంలో ఏ పాకిస్తానీ ఫాస్ట్ బౌలర్‌కైనా ఇదే అత్యుత్తమ ప్రదర్శన. ఆ తర్వాత పాకిస్థాన్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ సామ్ అయ్యూబ్ కేవలం 71 బంతుల్లో 82 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 6 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. స్టార్క్, హేజిల్‌వుడ్, పాట్ కమిన్స్, జంపా వంటి బౌలర్లను ఎవరిని విడిచిపెట్టలేదు. అయుబ్ అబ్దుల్లా షఫీక్‌తో కలిసి 122 బంతుల్లో 137 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా ఆస్ట్రేలియాను మ్యాచ్ నుండి పాకిస్థాన్ ను విజయ తీరాలకు చేర్చాడు. సామ్ అయ్యూబ్ తర్వాత, అబ్దుల్లా షఫీక్ కూడా అద్భుత అర్ధ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. షఫీక్ 64 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, బాబర్ ఆజం కూడా 15 పరుగులతో అజేయంగా నిలిచాడు. చివరి వన్డే ఆదివారం పెర్త్‌లో జరగనుంది. ఇది సిరీస్ డిసైడర్ గా మారింది.

# చట్ట భద్రత లేని కుల గణన సర్వే



రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 8 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కుల గణన సర్వేకు వ్యతిరేకం అసలు కాదని దళిత గిరిజన వెనుక బడిన తరగతులకు లబ్ధి పొందే విధంగా ఉంటే బాగుంటుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేయడమే కాకుండా ఈ ప్రక్రియ ఎందుకు చేస్తున్నారో ఎవరికి అర్థం కావడంలేదని, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారంటీల ఉసెత్తకుండ ఈ సర్వే మాత్రం భారత దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరంగా ఉందని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తన వ్యక్తిగత అభిప్రాయంగా తెలియ పరుస్తూ, భారత రాజ్యాంగం లోని షెడ్యూల్ 7 జాబితా 1 లోని ఎంట్రీ 69 ప్రకారం కార్య నిర్వాహక అధికారాలను నిర్ణయించేది మరియు సెన్సస్ చట్టం 1948 ప్రకారం భారత యూనియన్ యొక్క కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు మాత్రమే జనాభా లెక్కల అధికారాన్ని కలిగి ఉన్నదనీ కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కుల గణన సర్వేకు చట్టబద్ధత లేదని, ఇట్టి సర్వే లోని విస్తృతమైన ప్రశ్నావళితో తెలంగాణా పౌరుల గోప్యతా హక్కును ప్రభావితం చేస్తు, ఇప్పటి వరకు వ్యక్తిగత వివరాలు బయట పెట్ట నటువంటి విశయాలైన, ఎవరికి ఎంత భూమి ఉంది, ఎన్ని ఆస్తులు కలిగి ఉన్నారని, రాజకీయ పదవులు అనుభవించిన వివరాలు వంటి విషయాలు అడుగు తున్నారంటే దీని వెనుక ఏదో కుట్ర దాగున్నట్లు అనిపిస్తుందని పై పెట్టు సేకరించిన వివరాలన్నింటిని గోప్యంగా ఉంచుతామని నమ్మబల్కడం ఎంత వరకు సబబొ సదరు అధికారులే తెలియ జేయాలని, నిజంగా కుల గణన పేరిట బీ.సీ లకు గాని ఎస్సీలకు గాని ఎస్టీలకు గాని ఏమైనా మేలు చేయాలను కుంటే కులం ఏమిటి, రేషన్ కార్డు ఉందా, ఇప్పటికే తెల్ల కార్డు ద్వారా ఏదైనా పథకం పొందు తున్నారా, గ్యాస్ కనెక్షన్ ఉందా, కులవృత్తుల వారు అయితే ప్రభుత్వం ద్వారా ఏమన్నా సాయం పొందారా, ప్రభుత్వ పథకాల ద్వారా లాభాలు పొందుతున్నారా, సొంతం ఇల్లు ఉందా, ప్రభుత్వ ఉద్యోగం ఉందా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారా లేక వ్యాపారమా అనే వాటిని అడిగితే ఒక బీ.సీ బిడ్డగా స్వాగతిస్తానని కానీ పూర్తి స్థాయిలో ఒక నేరస్తుని వివరాలు తెలుసుకునే విధంగా, కోర్టులో సాక్షా ధారాలు నిరూపించ డానికి తీసుకునే విధంగా అవసరం లేని విషయాలు కూడా తెలుసు కోవడంలో మర్మమేమిటో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ చట్టం ప్రకారం జనాభా లెక్కలను నిర్వహిస్తుందో రాష్ట్ర ప్రజలకు మీరు సేకరిస్తున్న వివరాల ద్వారా ఏమి మేలు చేస్తారో సవివరముగా తెలియ పరుస్తూ ముందుకు సాగాలని, తత్వార లేనియెడల తెలంగాణ రాష్ట్ర పథకం యొక్క సర్వే పేరుతో ఫారమ్ నింపడం, సమాచారం ఇవ్వడం తప్పని సరి అని అను కోవడం లేదని, ఇట్టి సర్వే జనాభా లెక్కల పరిగణన చట్టం కిందకు రాదని దరిమిలా చట్టం మరియు జరిమానాలు ఇట్టి సర్వేకు వర్తించవని కౌన్సిల్ సభ్యులు అందె లక్ష్మణ్ రావు తన వ్యక్తిగత అభిప్రాయంగా తెలియ పరిచినారు.

# రెడీమిక్స్ ప్లాంట్ పొల్యూషన్ నుండి కాపాడండి



**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 8 నవంబర్ 2024** మణికొండ మునిసిపల్ పరిధిలోని మై హోమ్ అవతార్, హాల్ మార్క్ విసినియాలో దాదాపు 15000 మంది జనాభా గల గృహ సముదాయాలకు అతి దగ్గరలో నెలకొల్పిన బిల్డర్ వాసవి అట్లాంటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్ కి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు పర్మిషన్ ఇవ్వగా ప్రస్తుతం ఆర్డిసి కాంక్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులకు వ్యతిరేకంగా చుట్టు పక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెదజల్లుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విషయమై స్థానికులు ఏక మొత్తంగా కండిస్తున్న రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పునరుద్దరణ ఫలితంగా చిన్న పిల్లలు, వయసు మళ్ళిన వృద్దులు నానా రకాల ఇబ్బందులకు గురవు తున్నారని, అనారోగ్యాల పాలౌత్తున్నారని, భారీ వాహనాల రాక పోకల దృష్ట్యా ఉన్న రహదారి కాస్తా పూర్తిగా దెబ్బ తిన్నందు వలన ప్రస్తుతం పాఠశాల వాహనాలు సైతం తిరుగ లేక పిల్లలు పెద్దలు అందరూ నరక యాతన పడుతున్న విషయమై కాలుష్య నియంత్రణ మండలి /పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు పిర్యాదు చేయడ మైనదని అట్టి విషయమై నిపుణుల కమిటీ పిర్యాదును స్వీకరించి సమస్య పరిష్కార నిమిత్తమై ఇరుపక్షల వాదనలను విని తొందరలో మార్గదర్శకాలను తెలుపతామని చెప్పడం జరిగినది, ఇట్టి సమయంలో స్థానిక నివాసులు గౌతం కృష్ణ, గోపాలరావు, సుబ్బారెడ్డి, నారాయణ, రవి, అప్పారావు, నాగరాజు, హనుమంతప్ప, సుధాకర్, సురేందర్, రెడ్డి సురేష్, రజ్వాని, ప్రతాప్, రామ్, స్వామి, దినేష్, మనోహర్, అభిషేక్ రెడ్డి, వెంకట్, నిరంజన్, రవి కాంత్ రెడ్డి, సంతోష్, రాధిక, శ్రీకాంథ్, మణికంఠ, శేఖర్ తది తరులు పాల్గొన్నగా వారికి తమ సంపూర్ణ మద్దతును తెలుపుతూ ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున సీతారాం ధూళిపాళ్ల, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, బొమ్ము ఉపెంద్రనాద్ రెడ్డి, కుంభగళ్ళ ధనరాజ్, సంగం శ్రీకాంత్ తది తరులు పాల్గొనడం జరిగినది.

# కొర్విచెల్మ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణకి విరాళం బీజేపీ సీనియర్ నాయకుడు మల్యాల రమేష్



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 08 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం చేపట్టుతున్న గౌడ సంఘానికి కొర్విచెల్మ బీజేపీ సీనియర్ నాయకుడు మల్యాల రమేష్ 5016/- రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా మల్యాల రమేష్ మాట్లాడుతూ... కొర్విచెల్మ గ్రామంలో నూతన గా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం చేపడుతున్న గౌడ సంఘం సభ్యులు నా దృష్టికి తేవడంతో నా వంతుగా గుడికి విరాళం ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల చంద్రమౌళి తో కలిసి గౌడ సంఘం నాయకులు సేపూరి శంకర్ గౌడ్,పీసరి స్వామి గౌడ్, కేడిక రఘుపతి గౌడ్,లకు విరాళం అందించారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 8 స్థానిక గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి తమ నాయకుడు రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపే దిశగా అడుగులు వేస్తున్న తమ నాయకుడు రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని సుభిక్షం చేయాలని వారు ఆకర్షించారు. అనంతరం కేక్ కట్ చేసి నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు దేశిని కోటీ, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, మొలుగూరి సదయ్య, గూడెపు సారంగపాణి, పుల్లూరి సదానందం, పూదరి రేణుక శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆదేశానుసారం మందమర్రి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ నల్లాల ఓదెలు పాల్గొని కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నూతన బస్ స్టాప్ ప్రారంభించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ,ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ దిపక్ కుమార్,

**బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 08 :** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రి వద్ద నూతన బస్ స్టాప్ ను ప్రారంభించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రారంభించారు. శుక్రవారం ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆసుపత్రి కి వచ్చే ప్రజల సౌకర్యార్థం బస్ స్టాప్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. బస్ స్టాప్ ఏర్పడుతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అదేవిధంగా ఆస్పత్రి సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# కబ్జా చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్



**బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 08 :** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మావోయిస్టు హెచ్చరిక లేఖపై స్పందిస్తూ గడ్డం వినోద్ కుమార్ ప్రెస్ మీట్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఆర్డీఓ హరి కృష్ణ,మావోయిస్టు సింగరేణి కోల్ బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ ఇటీవల హెచ్చరిక లేఖ విడుదల చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే వినోద్ కుమార్ విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ... ఎమ్మెల్యే అనుచరులం, కాంగ్రెస్ నాయకులు అంటూ ఎవరైనా భూ కబ్జాలపై పాల్పడిన వారిపై సహించేది లేదని,కబ్జా చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు,దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,ఆర్డీఓ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇది వరకు జరిగిన భూకబ్జాలపై తనకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18 గ్రామాల్లో ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 08 :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట మండల గ్రామీణ ప్రాంత 18 గ్రామాల్లో ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, శుక్రవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...లక్షెట్టిపేట మండలంలోని గ్రామీణ ప్రాంతంలోని 18 గ్రామాలలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా ఐకెపి సెంటర్ వద్ద వడ్లను కొరడం జరుగుతుందని, దళారులను నమ్మి వడ్లు అమ్మవద్దని తెలిపారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్,వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్, లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,మండల అధ్యక్షుడు పింగళి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం చిన్నయ్య,బియ్యాల తిరుపతి,ముత్తె సుధాకర్,గ్రామ అధ్యక్షులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశం హాల్ లో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ గావించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు ఆర్ దేవేందర్ రెడ్డి, రాచకొండ ప్రభాకర్, పెంచాల లక్మన్ రావు , శ్రీరాముల కిషన్, కూర శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, కోత్తకొండ శంకర్ , మురళి మనోహర్ , లక్ష్మారెడ్డి, నవాజ్, కొత్త ప్రకాశ్, కనుకుల సంజీవ్ రెడ్డి, పెంచాల ప్రభాకర్ రావు, కొత్త నర్సింహ రెడ్డి , అవినాశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీలో కుటుంబ సర్వే పరిశీలన

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా



**సజావులం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 8:** రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా అన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం నిజాంపేట, దుండిగల్ మున్సిపాలిటీ లలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు రాధిక గుప్తా మాట్లాడుతూ సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా ముందుగానే తెలయజేయాలన్నారు. ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు.



# ఉపకారవేతనాల ఆన్ లైన్ నమోదు పై శిక్షణ

## జిల్లా షెడ్యూల్ట్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 8:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలతో 2024-25 విద్యా సంవత్సరానిక గాను ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల ఆన్ లైన్ నమోదు పై కాలేజీల ప్రిన్సిపల్స్ కు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఏర్పాటు చేసారు.

శుక్రవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కొరకు భారత ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ననుసరించి ఆన్ లైన్ లో నమోదు చేసుకునే విధానం పై ప్రిన్సిపల్స్ కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిజిజి ప్రతినిధి వినయ్ కృష్ణ అవగాహన కల్పించారు. ఈ ఉపకారవేతనాలలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు ఉన్నాయని డిగ్రీ, ఇంజనీరింగ్ చదివే ఫైనల్ ఇయర్ ఎస్సీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారిని ఇబ్బందులు కలిగంచొద్దని, అందువల్ల వారి ప్లేస్ మెంట్ల విషయంలో చాలాసమస్యలు ఎదుర్కొవలసి వస్తుందని, వారి స్కాలర్ షిప్పులు కొంత ఆలస్యంగానైన మీ కాలేజీ అకౌంట్లలో జమ అవుతాయని కోరారు.

ప్రతి కాలేజీలలో ఈ ఆన్ లైన్ ప్రక్రియను నిర్వహించేందుకు బాధ్యత గల సిబ్బందిని నోడల్ ఆఫీసర్ గా నియమించాలని సూచించారు. ఏలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తగా విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఏవైనా పొరపాట్లు జరిగితే నోడల్ ఆఫీసర్లదే బాధ్యత అని స్పష్టం చేసారు. ఇప్పటికే ఆన్ లైన్ లో జిల్లా కు సంబంధించిన వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే విద్యార్థులు, రెన్యువల్ దరఖాస్తులు కూడాఈ సంవత్సరానిక ఆన్ లైన్ ద్వారానే పంపాలన్నారు. విద్యార్థుల ఆధార్ నంబర్లను బ్యాంక్ అకౌంట్ తో సీడింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్లే కాకుండా, పోస్టల్ అకౌంట్లను కూడా సీడింగ్ చేయవచ్చని తెలిపారు.

అనంతరం ప్రిన్సిపల్స్ సందేహాలను సిజిజి ప్రతినిధి తో కలిసి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నివృత్తి చేసారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

- హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.
- స్వయంగా ఇంటింటికీ వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్.
- కష్టకాలంలో అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బ్ధిదారులు.





**హుజురాబాద్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 8** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన,అనంతరం జమ్మికుంట పట్టణంలోని సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి సిఎం రేవంత్ రెడ్డి అని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి సమగ్ర కులగణ సర్వేను నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని,ఆరు గ్యారంటీల అమలు ద్వారా ప్రజలకు మరింత చేరువై,సేవ చేస్తూ దమ్మున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.కష్టకాలంలో మాకు అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్తీక మాస మహిళల వనభోజనం



**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 8 నవంబర్ 202** మణికొండ మునిసిపల్ కౌన్సిల్ అంతర్గతంగా ఉన్న అల్కాపుర్ మహాత్మా గాంధీ పార్క్ వద్ద స్థానిక మహిళ లందరూ సమూహకంగా ఏర్పాటు కావించిన కార్తీక మాస వనభోజన కార్య క్రమంలో పద్దతి ప్రకారంగా శ్రీలలిత సహస్రనామం, సౌందర్యలహరి, లింగాష్టకము, శివానందలహరి మొదలగు ఆధ్యాత్మిక పరంగా ఏర్పాటు చేసిన సంకీర్తనలతో కార్యక్రమాన్ని అతి వైభవముగా జరుపుకుని తదనంతరం సహపంక్తి భోజనాలను కొసరి కొసరి వడ్డించుకుంటూ సమిష్టి భోజనంలో పాల్గొన్నారని, ఈ విధంగా గత అర్ధదశాబ్ద కాలంగా మహిళలు నిర్వహించు కుంటున్నట్టు, మున్ముందు కూడా ఈవిధంగానే ఆనంద భరితంగా జరుపుకుంటామని ఆర్గనైజర్ పద్మ, బొలిశెట్టి సుగుణలు తెలియ పరచారు.

# ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 8** జమ్మికుంట యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ అద్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోనీ కాకాతీయ బిల్డింగ్ వద్ధ కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండీ .ఇమ్రాన్, నాయకులు చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,గొట్టే ప్రభుదాస్,చిలువేరు రాజమౌళి, కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 08 : మంచిర్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు వివిధ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. జూనియర్ అసిస్టెంట్-1 స్టెనో / టైపిస్ట్-1,రికార్డ్ అసిస్టెంట్-1 పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని,ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా మంచిర్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయ సేవా సదన్, జిల్లా న్యాయస్థానం-మంచిర్యాల కు చేరే విధంగా రిజిస్టర్డ్ పోస్ట్ / కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలని, నేరుగా దరఖాస్తులు స్వీకరించబడవని, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే పోస్ట్ వివరాలు కవర్ పై తప్పనిసరిగా రాయాలని తెలిపారు. డిసెంబర్ 8వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవన సముదాయంలో వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏ స్థాయిలోనైనా సదరు నోటిఫికేషన్ ను రద్దు చేసే అధికారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కలిగి ఉంటారని తెలిపారు. ఇతర వివరాలకు http://ecourts.gov.in/mancherial వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

## ఘనంగా వేడుకలు



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 08 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా

మంచిర్యాల నియోజకవర్గంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ లు ,వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్లు, నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు అభిమానులు,అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు,సిబ్బందికి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి కి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# నేడు జరగబోయే ధర్నాకు.. మండల ప్రజలు సహకరించాలి....

## - యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు..



ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్08 మండల కేంద్రమైన కొల్చారంలో రైతుల సమస్యలపై నేడు జరగబోయే ధర్నాను విజయవంతం చేయాలని కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన హామీలలో మాట తప్పి ఇప్పుడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. శనివారం కొల్చారం మండలం పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారంలో చేపట్టి ధర్నాను విజయవంతం చేయాలని సంతోష్ రావు తెలిపారు.

# నాగంపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 8 కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగంపేట గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన చెంచు రమేష్,అతని స్నేహితుడి తో కలిసి అవసరం నిమిత్తం జమ్మికుంట వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో జమ్మికుంట మండలం నాగంపేట గ్రామం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనన్ని ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన చెంచు రమేష్ అనే యువకుడు సంఘటన స్థలంలోనే మృతిచెందగా అతని స్నేహితుడికి తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 08 : ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,మంచిర్యాల, బెల్లంపల్లి,చెన్నూర్ ఈ.ఆర్.ఓ.లు శ్రీనివాస్ రావు,హరికృష్ణ, చంద్రకళ లతో కలిసి తహసిల్దార్లు, ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నుండి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయాలని,స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు.నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు స్వీకరించాలని, సవరణలో భాగంగా పేర్లు, చిరునామా,ఇతర తప్పుల సవరణ కొరకు అందిన దరఖాస్తులను పరిష్కరించాలని, మరణించిన వారి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించాలని తెలిపారు. పంచాయితీ ఎన్నికల కొరకు ఓటర్ జాబితా ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు,చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముసాయిదా జాబితా పై అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరణ సమయంలో వ్యక్తిగత స్టేట్మెంట్ తీసుకోవాలని, అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు జనవరి 1, ఏప్రిల్ 1,జూలై 1,అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని,18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ కొరకు బూత్ స్థాయి అధికారులతో ఇంటింటా సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 29వ తేదీన ఓటర్ జాబితా ముసాయిదా ప్రకటించడం జరిగిందని,ఇట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే బూత్ స్థాయి అధికారులకు తెలియజేయాలని అన్నారు.అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం అనంతరం తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలో ఓటరు సవరణ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చేపట్టిందని, ఈ నెల 9,10 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 235, పోలింగ్ కేంద్రాలు,జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఏర్పాటు చేసిన 109,110 పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటరు జాబితా వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... పూర్తిస్థాయి అధికారులు తమ పరిధిలో 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల్ని విమర్శిస్తే సహించేది లేదు

## ఎన్ ఎస్ యు ఐ జిల్లా మాజీ కోఆర్డినేటర్ పర్లపెల్లి నాగరాజు



జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 8 జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా కో-ఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని అమలు చేయడంలో టిఆర్ఎస్ పార్టీ అప్పుడున్నటువంటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం లో ఒక చిల్లర రాజకీయాలకు తెరలేపి దళిత బంధు రెండో విడత రెండో విడత రాకుండా అడ్డుపడి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి వారి పని వారు చేసుకోకుండా వారిని నానా ఇబ్బందులకు గురిచేసి దళితుల నోట్లో మట్టి కొట్టాడు.

దళిత బంధు రెండో విడత అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా పోటీ చేసి నేను గెలిస్తేనే రెండో విడత దళిత బంద్ వస్తుంది. అని దళిత నాయకులకు కార్యకర్తలకు ఎరవేసి ఆయన చెప్పిన మాటలు మమ్మల్ని నమ్మించి దళిత బంధు ఇప్పిస్తానని చెప్పింది వాస్తవం కాదా. అంతే కాకుండా నాకు ఓటు వేయకపోతే నేను నా భార్య బిడ్డతో సచ్చిపోతా అని బెదిరించి సానుభూతి ఓట్లతో గెలిచినా నువ్ మా నాయకుల పైన విమర్శలు చేపియడం సిగ్గుచేటు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుజరాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని గతంలో అనేక దుర్వినియోగలకు చోటుచేసుకుంది కాబట్టి ఈ పథకాన్ని నేరుగా లబ్ధిదారులకే చేకూరేలా మధ్యలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా అమలు చేయాలని మా యొక్క ప్రజా పాలన ప్రభుత్వం కంకనం కట్టుకుని పనిచేస్తుంది.దళిత బంధు పథకం పై హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విడుదల వొడితల ప్రణవ్ అతి త్వరలోనే దళిత బంధు నేరుగా దళారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు అందజేస్తామని నిన్న హామీ ఇవ్వడం జరిగింది. దీన్ని జీర్ణించుకోలేని కొందరు దళారులు కౌశిక్ రెడ్డి చెంచాలు తక్షణమే ఒక ప్రెస్ మీట్ పెట్టి మా వొడితల ప్రణవ్ గురించి చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారు నోరు అదుపులో పెట్టుకొని ముందు వెనుక చూసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పత్తి కృష్ణ రెడ్డి పైన లేనిపోని ఆరోపణలు చేస్తూ నాయకుల దగ్గర పాడి కౌశిక్ రెడ్డి దగ్గర మెప్పు పొందే విధంగా పర్లపెల్లి రమేష్ నోటికి ఎలా వస్తే అలా మాట్లాడడం వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు నువ్వు గతంలో ఒక సర్పంచ్ గా గెలిచావు అప్పుడు మీ పరిస్థితి ఏంది ఇప్పుడు నీ పరిస్థితిలో మాకు తెలుసు మీ సర్పంచ్ పదవి ముగిసిన తర్వాత వచ్చిన ఎన్నికలలో మీ తల్లి గారు వార్డు సభ్యురాలుగా పోటీ చేస్తే ఒకే ఒక ఓటు వచ్చిన విషయం మర్చిపోయావా మళ్లీ ఐదు సంవత్సరాల తర్వాత వచ్చిన ఎన్నికలలో మీ సతీమణి సర్పంచ్ గా పోటీ చేస్తే 1884 ఓట్లు పూలైతే కేవలం 54 ఓట్లు మాత్రమే వచ్చినాయి అనే విషయం మర్చిపోయావా అదే కాకుండా విలేకరులకు ఇచ్చినటువంటి నివేశ స్థలాలలో నువ్వు రెండు ప్లాట్లు ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్నావ్ అంతేకాకుండా గత రెండు నెలల క్రితం మరొక మరొక రెండు ప్లాట్లు కబ్జా చేసినా నువ్వు కబ్జాల గురించి వసూళ్ల గురించి మాట్లాడే అర్హత నీకుందా ఇదే పని పెట్టుకొని వొడితల ప్రణవ్ గురించి, పత్తి క్రిష్ణ రెడ్డి గురించి తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీరు ఆరోపణలు చేస్తున్నారో మీకు దమ్ముంటే ఆధారాలతో చూపించండి దానికి మేము కట్టుబడి ఉంటాం, ఇంకోసారి ఇదేవిధంగా చిల్లరగాళ్లతో ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని కార్యకర్తలను గాని విమర్శిస్తే సహించేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా మాజీ కో-ఆర్డినేటర్ పర్లపల్లి నాగరాజు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాచపల్లి రమేష్, మైస మహేందర్, దొగ్గల భాస్కర్, పాతకాల అనిల్, కౌన్సిలర్ కుదాడి రాజయ్య, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, దొడ్డ శ్రీకాంత్, చంచల శ్రీనివాస్, పంజాల అజయ్, పాతకల రమేష్, మోలుగురి రమేష్, గంగారపు మహేష్, మోలుగురి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లి మండల కేంద్రంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 08 : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సిరికొండ నవీన్, తాజా మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన

## డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్




ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (ప్రజాబలం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి55వ జన్మదిన వేడుకలను కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకుని బాణాసంచాకాల్చారుఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుచేసి, తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చినప్పటికీ, 10 సంవత్సరాల పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని, కుట్రలు చేసినప్పటికీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరిని ఏకం చేసి పార్టీని గెలిపించారని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల ను విజయవంతంగా కేవలం 11 నెలల్లోనే అమలు చేసి తెలంగాణ ను ప్రగతివైపు నడిపిస్తూ ప్రతిపక్షాలకు చెమటలు పట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు ఉన్నత విద్య చదివి కేవలం జడ్పిటిసి స్థాయి నుండి క్రమశిక్షణతో రాజకీయాలలో ఉన్నత స్థాయికి ఎదిగి ఈరోజు ముఖ్యమంత్రి కావడం చాలా గొప్ప విషయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె ఫతే మహమ్మద్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర సుశీల, బానోత్ నరసింహ నాయక్, చల్ల మల్లయ్య, మేకల మల్లికార్జునరావు, ఎస్.కె రబ్బాని పాషా, అంబడిపూడి సత్యం, మేకల మహేష్ బాబు, , గుగులోతు రవి, భూక్య నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు, భుక్యా సుమన్ జక్కంపూడి వెంకటేశ్వర్లు, చింతల వెంకయ్య, బద్దల రాజేష్ రాయల నాగ శంకర్, గుగులోతు చింటూ భానోత్ వీర నాగులు, దాసరి గురేష్, పల్లె వెంకట్రాములు మామిళ్ళ చిన్న నర్సయ్య, చిరుమర్తి నాగరాజు, నాగండ్ల జగ్గయ్య మరియు

# ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా పోటీ చేయనున్న యలమందల జగదీష్

## నా పూర్తి సహకారం ఉంటది **మంత్రి పొంగులేటి**






**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 8 (ప్రజాబలం)** ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గా పోటీ చేయుచున్న యలమందల జగదీష్ శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ. పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగలేటిని వందమందితో కూడిన భారీ బైక్ ర్యాలీతో వెళ్లి మర్యాద పూర్వకం గా కలిసి తమరి ఆశీర్వాదం కావాలని కోరిన వెంటనే మంత్రి పొంగులేటి అభినందనలు తెలియజేస్తూ మీకు నా సహాయ సహకారాలు ఉంటాయి అని ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి మంత్రి పొంగులేటి సూచించారు కార్యక్రమం లో ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, గుండ్లపల్లి శ్రీనివాస్, నంద్యాల రాము, సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సంఘ సభ్యులు సురభి సందీప్, శ్రీ గాద శ్రీనివాస్, సింధూర నరసింహారావు, శ్రీరామ సైదులు, ఎలమందల కోటయ్య, జూలూరి హరీష్, ఎలమందల శ్రీను, గుండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ
ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు .
సాయి ట్రస్ట్ లో మహా అన్నదాన కార్యక్రమం





తూప్రాన్, నవంబర్, 8. ప్రజాబలం న్యూస్ మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే సాయి ట్రస్ట్ లో పేదలకు మహా అన్నదాన కార్యక్రమం తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా భారీ ఫ్లెక్సీ కట్ఔట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ తో పాటు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త, రామునిగారి శ్రీశైలంగౌడ్, జీన్న భగవాన్ రెడ్డి, భానాపురం రాజు,నాగరాజు గౌడ్ , కుమ్మరి రఘుపతి,నాగరాజ్ గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి ,శశిభూషణ్ రెడ్డి,ఉమర్, అనిల్, అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ భాయ్, పూల షరీఫ్ భాయ్, సమీర్, హజార్, అస్నా భాయ్, ఆబోతుపల్లి నర్సింలు, దుర్గం నగేష్, దామోదర రెడ్డి, రెడ్డి ఫర్టిలైజర్ వెంకట్ రెడ్డి, బొల్లు నాగులు, పోతరాజు ధన్ రాజు, నర్సంపల్లి జింక మల్లేష్, జంగం యాదగిరి, అజయ్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా నాయకులు గుండ్రెడ్డిపల్లి కృష్ణారెడ్డి, సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com